ప్రజాశక్తి
శనివారం 15 ఏప్రిల్ 2023 8 పేజీలు
ఎన్‌టిఆర్ కృష్ణా







విజయవాడలో జరిగిన భారీ బైక్ ర్యాలీలో సిపిఎం, సిపిఐ శ్రేణులు

(పూర్తి వివరాలు మెయిన్, టాబ్లాయిడ్ 4, 6 పేజీల్లో)



మచిలీపట్నంలో జరిగిన ర్యాలీలో సిపిఎం, సిపిఐ నేతలు



మోడీ..దిగిపో...

- నినాదాలతో హోరెత్తిన బెజవాడ, బందరు
- సిపిఎం, సిపిఐ భారీ బైక్ ర్యాలీలు
- అంబేద్కర్‌కు నేతల నివాళి

"ప్రజా వ్యతిరేక, నిరంకుశ, మతోన్మాద బిజెపి-మోదీని సాగనంపుదాం, దేశాన్ని కాపాడుకుందాం" అన్న నినాదంతో సిపిఎం, సిపిఐ ఆధ్వర్యాన శుక్రవారం విజయవాడ, మచిలీపట్నం, తిరువూరుల్లో ప్రచార భేరీ ప్రారంభమైంది. విజయవాడలో సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు ప్రకాష్ కరత్, సిపిఐ జాతీయ కార్యదర్శి బినయ్ విశ్వం ప్రారంభించారు. ఈ సందర్భంగా విజయవాడ ఎంబి విజ్ఞాన కేంద్రంలో సభ జరిగింది. ముందుగా తుమ్మలపల్లి కళాక్షేత్రం వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి నేతలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కళాక్షేత్రం నుండి బైక్ ర్యాలీ జరిగింది. ఎండను సైతం లెక్కచేయకుండా ప్రదర్శన సాగింది. మోడీ ప్రభుత్వ వ్యతిరేక నినాదాలతో నగరం హోరెత్తింది. కృష్ణాజిల్లా మచిలీపట్నంలో తొలుత సిపిఎం కార్యాలయం నుండి ర్యాలీగా రైల్వేస్టేషన్ వరకూ బైక్ ర్యాలీ నిర్వహించారు. అక్కడ ఉన్న అంబేద్కర్ విగ్రహానికి నేతలు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం సభ జరిగింది.

అసమానతలు తొలగాలి : చంద్రబాబు

ప్రజాశక్తి - గుడివాడ, గన్నవరం (జంక్షన్) : మహానుభావుడు బాబా సాహెబ్ అంబేద్కర్ భారతదేశ ఆస్తి అని, ఆయన పూర్తిగా ప్రజలమనిషి, ఆయన ఏవర్గానికో ప్రాంతానికో పరిమితం కాదని, ఆయన రాసిన రాజ్యాంగాన్ని నిజంగా అమలు చేయడమంటే సమాజంలో ఆర్థిక అసమానతలు లేకుండా చేయడమేనని మాజీ ముఖ్యమంత్రి, టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు (మిగతా 6లో)



గుడివాడలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేస్తున్న టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు

నేడు కంచి రామారావు సంతాప సభ

ప్రజాశక్తి - తిరువూరు : రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ చైర్మన్, సీనియర్ రాజకీయ నాయకులు కంచి రామారావు సంతాప సభ శనివారం ఉదయం 11.30 గంటలకు తిరువూరులోని శ్రీరస్తు కన్వెన్షన్ హాల్‌లో జరుగుతుంది. కుటుంబ సభ్యులు ఏర్పాటు చేసిన ఈసంతాప సభలో పలువురు మంత్రులు, వివిధ రాజకీయ పార్టీల సీనియర్ నాయకులు, ఎంఎల్‌ఎలు, మాజీ ఎంఎల్‌ఎలు పాల్గొంటారు. సుమారు 40 ఏళ్ల క్రితం నడిం తిరువూరు సొసైటీకి అధ్యక్షులుగా కంచి రామారావు, కార్యదర్శిగా సిపిఎం నాయకులు గుళ్లపల్లి వెంకటరత్నం హయాంలో పేదలకు గుడివాడ నుండి కిలో 97 పైసలకు ప్రభుత్వ బియ్యాన్ని తీసుకొచ్చి ఈప్రాంత ప్రజలకు కిలో రూపాయికి అందించారు. రైతులకు కూడా 25 పైసలు లాభానికే ఎరువులను అమ్మారు. అప్పటి నుండే కాంగ్రెస్ పార్టీ భావాలతో ఉన్న కంచి రామారావు సిపిఎం మద్దతుతో సొసైటీ అధ్యక్షులుగాను, పంచాయతీ సర్పంచ్‌గాను పనిచేసి రైతులకు, ప్రజలకు అనేక సేవలందించారు. రాజకీయ పరిణామాల అనంతరం కంచి రామారావు కాంగ్రెస్ పార్టీలో మంచి గుర్తింపు తెచ్చుకొని కోట్ల విజయ్ భాస్కరరెడ్డి ప్రభుత్వ హయాంలో విజిటిఎం ఉడా చైర్మన్‌గా, కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి కష్ణాజిల్లా అధ్యక్షునిగా, రాష్ట్ర పిసిసి సభ్యులుగా పని చేసిన కంచి రామారావు....కిరణ్ కుమారెడ్డి, చంద్రబాబు ప్రభుత్వాల హయాంలో రాష్ట్ర మార్క్‌ఫెడ్ చైర్మన్‌గా వ్యవహరించారు.

నేటి యువతకు అంబేద్కర్ ఆదర్శం

- రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖామంత్రి మేరుగు నాగార్జున
- పలుచోట్ల ఘనంగా అంబేద్కర్ 132వ జయంతి వేడుకలు

ప్రజాశక్తి-విజయవాడ : నేటి యువతకు అంబేద్కర్ ఆదర్శనీయుడని, ఆయన ఆశయ సాధన నేటి యువతకు ఆదర్శంకావాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖామంత్రి మేరుగు నాగార్జున అన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత భారత రత్న బాబా సాహెబ్ డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ 132వ రాష్ట్ర స్థాయి జయంతి మహోత్సవాలు విజయవాడలోని తుమ్మలపల్లి వారి క్షేత్రయ్య కళాక్షేత్రంలో శుక్రవారం వేడుకగా నిర్వహించారు. అంబేద్కర్ జయంతి వేడుకల్లో భాగంగా కళాక్షేత్రం ఆవరణలోని అంబేద్కర్ విగ్రహానికి మంత్రులు, ఎమ్మెల్యేలు, పలు కార్పొరేషన్ల ఛైర్మన్లు, అధికారులు, నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వేదికపై ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అంబేద్కర్ జయంతి మహోత్సవ వేడుకల సభకు విజయవాడ సెంట్రల్ ఎమ్మెల్యే, ప్రణాళికా సంఘ వైస్ ఛైర్మన్ మల్లాది విష్ణువర్ధన్ సభాధ్యక్షులుగా వ్యవహరించగా ముఖ్య అతిథిగా హాజరైన మేరుగు నాగార్జున మాట్లాడుతూ డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ నాటి సమాజంలో నెలకొన్న అస్పృశ్యతపై పోరాడిన దీరోధాత్తు డన్నారు. భారత దేశంలోని ప్రజాస్వామ్యం ప్రపంచ దేశాలకు ఆదర్శంగా నిలుస్తుందంటే దానికి కారణం నాడు అంబేద్కర్ రచించిన రాజ్యాంగమే కారణమన్నారు. బాపట్ల ఎంపీ నందిగం సురేష్, ఎమ్మెల్యే వెల్లంపల్లి శ్రీనివాసరావు, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ అడ్వైజర్, సోషల్ జస్టిస్ జూపూడి ప్రభాకరరావు మాట్లాడారు. మాదిగ వెల్ఫేర్ కో ఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఛైర్మన్ కొమ్మూరి కనకారావు, సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ప్రముఖ కవి, రచయిత కత్తి పద్మారావు రచనలకు ప్రోత్సాహకంగా మంత్రి మేరుగు నాగార్జున రూ. లక్ష చెక్కును కత్తి పద్మారావుకు అందచేశారు. విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ ఛైర్ పర్సన్ రాయన భాగ్యలక్ష్మీ, పలు కార్పొరేషన్ల ఛైర్మన్ లు, అధికారులు వడ్డాది మధుసూధనరావు, పి. గౌతమ్ రెడ్డి, తోలేటి శ్రీకాంత్, కూరపాటి గీతాంజలి దేవి, బండి శివశక్తి పుణ్యశీల, అడపా శేషగిరి, టి. జమల పూర్ణమ్మ, (సంపత్ విజాత, డిప్యూటీ మేయర్లు బెల్లం దుర్గ, అవుతు శ్రీశైలజారెడ్డి, కార్పోరేషన్ల సమన్వయకర్త పుల్లారావు, సాంఘిక సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ జయలక్ష్మీ , డైరక్టర్ హర్షవర్ధన్, ఎన్. టీ. ఆర్ జిల్లా కలెక్టర్ డిల్లీరావు తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-నందిగామ :** నందిగామలో శుక్రవారం అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. యుటిఎఫ్ నందిగామ ప్రాంతీయశాఖల ఆధ్వర్యంలో గాంధీసెంటరులో అంబేద్కర్ విగ్రహంకు యుటిఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ పిఎస్ హర్‌నాథ్‌రెడ్డి, ఎన్‌టిఆర్ జిల్లా కోశాధికారి మహేశ్వర వెంకటేశ్వరరావు, జిల్లా కౌన్సిలర్ కుంచం లక్ష్మీనారాయణ, యుటిఎఫ్ నాయకులు చిన్నం నరసింహారావు, గడ్డం లక్ష్మీనారాయణ, దేవర శ్రీనివాసరావు, గుంటి జక్కనచార్యులు, బొద్దుకోలు రమణయ్య, కుమారస్వామి, కాయా ప్రభాకర్, మోక్షానందం, ఎన్‌వి బెనర్జీలు నివాళులర్పించారు. దళిత చైతన్య వేదిక, స్నేహ క్లబ్ ఆధ్వర్యంలో గాంధీ సెంటరులో అంబేద్కర్‌కు నందిగామ ఎంఎల్‌ఎ మొండితోక జగన్‌మోహన్‌రావు నివాళులర్పించారు. నందిగామ మాజీ ఎంఎల్‌ఎ తంగిరాల సౌమ్య అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించారు. నందిగామ బార్ అసోసియేషన్ హాలులో బార్ అసోసియేషన్ అధ్యక్షులు బండి మల్లిఖార్జునరావు ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు నిర్వహించారు. కోర్టు ఆవరణలో మజ్జిగ పంపిణి కార్యక్రమం నిర్వహించారు. పలువురు సీనియర్ జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు. నందిగామ ఆర్‌డిఓ కార్యాలయంలో ఆర్‌డిఓ రవీంద్రరావు, తహశీల్దారు ఎస్.నరసింహారావు నివాళులర్పించారు. నందిగామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైధానంలో డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ, పిఇటి అసోసియేషన్ల ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు నిర్వహించారు.డివైఎఫ్ఐ ఎన్‌టిఆర్ జిల్లా ఉపాధ్యక్షులు జక్కులూరి రవి, యుటిఎఫ్ నాయకులు మహేశ్వర వెంకటేశ్వరరావు, కామా ప్రభాకర్,కానిస్టేబుల్ సీతారామయ్య, ఎపిడబ్ల్యుజెఎఫ్ నాయకులు ఆకుల వెంకట నారాయణలు పాల్గొని అంబేద్కర్‌కు నివాళులర్పించారు. దళిత చైతన్య వేదిక కన్వీనర్ సజ్జనరావు, స్నేహ క్లబ్ కన్వీనర్ పెసరమల్లి శేఖర్, ఉద్యోగ,ఉపాధ్యాయ సంఘాల నాయకులు ఎంవై దాసు, పిల్లి జయరాజు,పలువురు నాయకులు పాల్గొన్నారు. తెలుగు రాష్ట్ర సమితి వ్యవస్థాపక అధ్యక్షులు జై భీమ్ శ్రీనివాస్ అంబేద్కర్‌కు నివాళులర్పించారు. **ప్రజాశక్తి కంచికచర్ల :** స్థానిక చెవిటికల్లు రోడ్డు సెంటర్, అంబేద్కర్ కాలనీ, అరుంధతి కాలనీల్లో గల అంబేద్కర్ విగ్రహాలకు పలువురు పూల మాలలు వేసి నివాళులర్పించారు. స్థానిక ఆర్టీసీ బస్టాండ్ సెంటర్లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఉప సర్పంచ్ వేమా సురేష్ బాబు, యంఆర్పీఎస్ నాయకులు శేషం రవి తదితరులు పూల మాలలు వేసి నివాళు లర్పించారు. టిడిపి కార్యాలయంలో మండల టిడిపి అధ్యక్షుడు కోగంటి బాబు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో మాజీ ఎంపిపి అల్లడి కోటేశ్వరరావు, మాజీ ఎంపిటిసి రొంపిచర్ల శ్యాం, నాయకులు గుర్రం రామకష్ణ, గుత్త రత్నం, ఓంకార్, వేమా వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు. గ్రామ పంచాయతీ కార్యాలయం లో కార్యదర్శి కనగాల రవికుమార్ అధ్యక్షతన గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్ర పటానికి సర్పంచ్ వేల్పుల సునీత, ఉప సర్పంచ్ వేమా సురేష్ బాబు, పాలక వర్గం సభ్యులు, సిబ్బంది పాల్గొన్నారు. పరిటాల గ్రామ పంచాయతీ కార్యాలయం లో సర్పంచ్ యద్దనపూడి ఆనంద జ్యోత్స్న, కార్యదర్శి మీర్జావలి, సిబ్బంది రామారావు తదితరులు అంబేద్కర్ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళు లర్పించారు.

అంబేద్కర్ చిత్రపటం బహుకరణ


మండలంలోని కొత్తపేట గ్రామానికి చెందిన ముప్పాళ్ళ లక్ష్మయ్య ఎస్ సి ఫీల్డ్ లేబర్ కో ఆపరేటివ్ సొసైటీ సౌజన్యంతో శుక్రవారం గ్రామంలో ఉన్న అంగన్వాడీ కేంద్రాలలో అంబేద్కర్ గారి చిత్ర పటాల్ని భహుకరించారు. ముప్పాళ్ళ లక్ష్మయ్య ఎస్ సి ఫీల్డ్ లేబర్ కో ఆపరేటివ్ సొసైటీ కమిటీ నగరికంటి శ్రీను, మందా గంగాధరరావు, పాల్గొన్నారు. **ప్రజాశక్తి - భవానీపురం :** విద్యాధర పురంలోని ఆర్టీసీ జోనల్ వర్కుషాపులో జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఆర్టీసీ విజయవాడ జోన్ చైర్మన్ తాతినేని పద్మావతి, విజయవాడ జోన్ ఇ.డి. గిడుగు వెంకటేశ్వరరావులు పాల్గొని జోనల్ వర్క్‌షాప్ కార్మికులు, ఉద్యోగులతో కలిసి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఆర్టీసీ జోన్ ఇ.డి. గిడుగు వెంకటేశ్వరరావు, వర్క్ మేనేజర్ ఎ. వాణిశ్రీ, సిఓఎస్ కె. ఉషారాణి, ఏడబ్ల్యుఎన్ జె. శ్రీనివాస శర్మ, ఎఎంఇ ఆర్.ఎం. నాయక్, కార్మిక నాయకులు, కార్మికులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-విజయవాడ :** పోలీస్ కమీషనర్ వారి కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ముందుగా ఎన్.టి.ఆర్.జిల్లా పోలీస్ కమిషనర్ కాంతి రాణా టాటా డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. సిటి స్పెషల్ బ్రాంచ్ ఏడిసిపి సి.హెచ్. లక్ష్మీపతి, సిసిఆర్‌బి ఏసిపి కె. వెంకటేశ్వరరావు , పోలీస్ అధికారులు ,సిబ్బంది పాల్గొన్నారు. అలాగే స్థానిక విద్యుత్‌శాఖ- సర్కిల్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఎపిసిపిడిసిఎల్ సిఎండి జె పద్మజనార్ధన్‌రెడ్డి, ఎస్ఇ ఎ మురళీమోహన్ తదితరులు అంబేద్కర్ చిత్రపటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఎపిసిపిడిసిఎల్ టెక్నికల్ డైరెక్టర్ బి జయభారతరావు, ఎస్‌సి, ఎస్‌టి అసోసియేషన్ ప్రతినిధులు, సర్కిల్ ఆఫీసు యాజమాన్యం తదితరులు పాల్గొన్నారు. అలాగే స్థానిక పిఎన్‌బిఎస్‌లో జరిగిన కార్యక్రమంలో ఆర్టీసి జోనల్ చైర్మన్ తాతినేని పద్మావతి, విజిలెన్స్ అండ్ సెక్యూరిటీ ఆఫీసర్ దాసన్న, డిప్యూటీ చీఫ్ ట్రాఫిక్ మేనేజర్ బషీర్ అహ్మద్ తదితరులు ముందుగా అంబేద్కర్‌చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. జిల్లా ప్రజారవాణా అధికారి యంవై దానం అధ్యక్షత వహించిన ఈకార్యక్రమంలో ఆయా యూనియన్ల నాయకులు, వివిధ డిపోల కార్మికులు పాల్గొన్నారు. అంబేద్కర్ గురించి మాట్లాడిన వక్తలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను తాతినేని పద్మావతి చేతులు మీదుగా పంపిణీ చేశారు. **ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం :** జూపూడి గ్రామంలో జరిగిన కార్యక్రమంలో అంబేద్కర్ విగ్రహానికి ఇబ్రహీంపట్నం సిఐ పి శ్రీను పూలమాల వేసి నివాళులు అర్పించారు. జూపూడి సర్పంచ్ కె దేవమాత వైఎస్ ఎంపిపి బాలనాగమ్మ వైసిపి మండల కన్వీనర్ బి సాంబశివరా పాల్గొన్నారు. .కొండపల్లి పురపాలక కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో కమిషనర్ సిహెచ్ వెంకటేశ్వర్లు, సిబ్బంది పాల్గొన్నారు. కొండపల్లిలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు బొర్రా కిరణ్, పిసిసి కార్యదర్శి పోతురాజు ఏసుదాసు, ఎమ్ఎకె జిలాని పాల్గొన్నారు. అలాగే డాక్టర్ ఎన్‌టిటిపియస్‌లో జరిగిన కార్యక్రమంలో అంబేద్కర్ చిత్రపటానికి చీఫ్ ఇంజనీర్ ఓ యం పి అశోక్‌కుమార్‌రెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. డిప్యూటీ సెక్రటరీ యమ్ సుశీల ఇంజనీర్లు కెవి రాజారావు టివి భాస్కరరావు అసోసియేషన్ పాల్గొన్నారు. **ప్రజాశక్తి - వన్‌టౌన్ :** టిడిపి నాయకులు బుద్ధ వెంకన్న తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో అంబేద్కర్ జయంతి ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బుద్ధ వెంకన్న, యువ నాయకులు కాండ్రేగుల రవీంద్ర అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. అనంతరం సీనియర్ టిడిపి నాయకులు, దళితనేత మామిడి సత్యం పుట్టినరోజు సందర్భంగా ఆయనను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. టిడిపి నాయకులు కామా దేవరాజ్ ,కొట్టేటి హనుమంతరావు, గణప రాము, ఈగల సాంబ, నాగోతి రామారావు పాల్గొన్నారు. అలాగే పశ్చిమ నియోజకవర్గం కార్యాలయంలోజరిగిన కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు ఎంఎస్.బేగ్, సారిపల్లి రాధాకృష్ణ, పలు డివిజన్ల తెలుగుదేశం అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. **ప్రజాశక్తి - రెడ్డిగూడెం :** కేంద్ర యువజన వ్యవహారాలు మంత్రిత్వ శాఖ, నెహ్రూ యువ కేంద్రం విజయవాడ వారి సౌజన్యంతో ఫ్రెండ్స్ సర్వీస్ సొసైటీ ఆఫ్ యూత్ క్లబ్ స్వచ్ఛంద సేవా సంస్థల అధ్యక్షుడు చాట్ల విజయకుమార్, లేఖన స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో కుదప, రెడ్డిగూడెం గ్రామాల్లో వేడుకలు ఘనంగా జరిగాయి. రెడ్డిగూడెం తహశీల్దారు యం. పాల్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. నెహ్రూ యువ కేంద్రం ఎన్టీఆర్ జిల్లా కో ఆర్డినేటర్ రాముడు, వినోద్, ఫ్రెండ్స్ సర్వీస్ సొసైటీ స్వచ్ఛంద సేవా సంస్థ గౌరవ సలహాదారుడు ప్రత్తిపాటి పాల్‌ఇమ్మానుయేలు, డైరెక్టర్ చాట్ల హన్న, వైస్ ఎంపీపీ చాట్ల రాబర్ట్ పాల్గొన్నారు. **ప్రజాశక్తి-అజిత్‌సింగ్‌నగర్ :** వాంబేకాలనీ హెచ్ బ్లాక్ నందు జరిగిన కార్యక్రమంలో అంబేద్కర్ చిత్రపటానికి సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణు పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. స్థానిక కార్పొరేటర్ ఉమ్మడి రమాదేవి వెంకట్రావు, డివిజన్ కోఆర్డినేటర్ నాలం బాబు, నాయకులు ఆర్.ఎస్.నాయుడు, నాగమణి పాల్గొన్నారు. అలాగే 63వ డివిజన్ రాజీవ్ నగర్ లో గల అంబేద్కర్ బొమ్మ సెంటర్‌లో నిర్వహించిన కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి నవనీతం సాంబశివరావు, డివిజన్ ఇంచార్జి బత్తుల కొండ, ప్రెసిడెంట్ లబ్బ వైకుంఠం పాల్గొన్నారు. **ప్రజాశక్తి - విజయవాడ రూరల్ :** విజయవాడ మండల పరిషత్ కార్యాలయంలో అధ్యక్షులు చెన్న ప్రసన్న కుమారి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో జడ్పిటిసి సువర్ణ రాజు, ఎంపిడిఓ, ఎంఈఓ, కార్యాలయపు సిబ్బంది ఎంజిఎన్‌ఆర్‌ఇజిఎస్ సిబ్బంది పాల్గొన్నారు. **ప్రజాశక్తి -తిరువూరు :** తిరువూరులో ప్రజా సంఘాల, రాజకీయ పార్టీల నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. నగర పంచాయతీ కార్యాలయంలో చైర్ పర్సన్ గత్తం కస్తూరిబాయి, మున్సిపల్ కమిషనర్ డి బాలకష్ణ, బోసుబొమ్మ సెంటర్ లో ఎమ్మెల్యే కొక్కిలిగడ్డ రక్షణనిధి, టిడిపి నియోజకవర్గ ఇంచార్జ్ శావల దేవద త్తు, బిఎస్పీ నాయకులు పి.మల్ల య్య, అశోక్, సిపిఎం పట్టణ కార్యదర్శి ఎం. నాగేంద్ర ప్రసాద్, జైభీం నాయకులు అక్కారావు, కామాల శేషగిరి అంబే ద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రభుత్వ డిగ్రీ, జూనియర్ కళాశాలలో, గ్రామ సచివా లయాల్లో ఆయా అధ్యాపకులు, సర్పం చ్ లు అంబేద్కర్ చిత్ర పటాలకు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. **ప్రజాశక్తి వత్సవాయి :** తాసిల్దార్ కార్యాలయం వద్ద తాసిల్దార్ వైకుంఠ రావు, ఎండిఓ కార్యాలయం వద్ద ఎంపీపీవెంకటేశ్వర్లు, ఎంపీడీవో ఎస్ వి ప్రసాద్, వత్సవాయి ఎస్ఐ అభిమన్య, డిప్యూటీ తాసిల్దార్ మాడుగుల రవికుమార్, ఆర్ ఐ శ్రీనివాసరావు, ప్రభు కుమార్, ఎంఈఎఫ్ నాయకులు కుక్కల సురేష్ కుమార్, పెదమోదుగుపల్లి గ్రామ సర్పంచి పల్లె పాట రాంబాబు, న్యాయవాది బెజవాడ బిక్షమయ్య, తోటకూర నాగేశ్వరరావు, ధనికొండ ప్రసాద్, ఉప్పర సక్కు బాబు, ఉప్పర స్వామి, కరిశ మధు వీఆర్ఏల సంఘం అధ్యక్షులు దారెల్లిబసవయ్య తదితరులు ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. **ప్రజాశక్తి-జగ్గయ్యపేట:** స్వేచ్ఛ, సమానత్వాన్ని జీవిత సూత్రాలుగా గుర్తించిన రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అని శాసనసభ్యులు సామినేని ఉదయభాను పేర్కొన్నారు. జగ్గయ్యపేట పట్టణంలోని క్రిస్టియన్ పేట, సత్యనారాయణపురం, రైతు బజార్ నందు గల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాలకు ఉదయభాను పూలమాలవేసి నివాళు లర్పించారు. కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు, మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, వైస్ చైర్మన్ తుమ్మల ప్రభాకర్, కౌన్సిలర్లు పాకాలపాటి సుందరమ్మ పాల్గొన్నారు.అలాగే తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి శ్రీరామ్ రాజగోపాల్ క్రిస్టియన్‌పేటలోని ఇందిరా గాంధీ బొమ్మ వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి, క్రిస్టియన్ పేట మెయిన్ రోడ్డులో గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేశారు. శ్రీరాం సుబ్బారావు, నూకల కుమార్ రాజా, మేక వెంకటేశ్వర్లు, మైనేని రాధాకష్ణ, ఎలమంచిలి రాఘవ, గట్టి డి దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.అలాగే మండలంలోని షేర్ మహమ్మద్ పేట గ్రామంలోని ఎస్సీ కాలనీలో జరిగిన కార్యక్రమంలో నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి శ్రీరాం రాజగోపాల్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జగ్గయ్యపేట బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ అన్నెపాగ కాంతారావు, రాష్ట్ర టి.ఎన్.టి.యు.సి కార్యదర్శి మాడుగుల సురేష్ పాల్గొన్నారు.అలాగే బి సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పట్టణంలోని ఎన్టీఆర్ సర్కిల్ లో గల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి సిపిఎం పార్టీ నాయకులు కోట కష్ణ, జుజ్జువరపు వెంకట్రావు, దాసరి నాగేశ్వరరావు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగ రచన గురించి, ఆయన భారత దేశంలో ఎస్సీ, ఎస్టీ, బీసీలకు చేసిన సేవలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు దంతాల నరేంద్ర, కాకనబోయిన వెంకటేశ్వరరావు, రాంప్రసాద్, శేషు, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.అలాగే విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ జగ్గయ్యపేట లైం స్టోన్ మైన్స్ విస్సి టౌన్షిప్ నందు ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు రామచందర్ నాయక్, అసోసియేషన్ సెక్రటరీ డి విజయ్ కుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ సురేష్ కుమార్ పాల్గొన్నారు. **ప్రజాశక్తి-పెనుగంచిప్రోలు :** మార్క్స్ వెలుగుల్లో అంబేద్కర్ భావ జాలాన్ని అందిపుచ్చు కోవడం ద్వారా అభివద్ధి పథంలో సాగాల్సిన అవసరం ఎంతైనా ఉందని సీపీఎం, సిపిఎం నాయకులు పేర్కొన్నారు. పెనుగంచిప్రోలు లో సిపిఐ, సీపీ ఎం, పార్టీల ఆధ్వర్యంలో నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహంలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కనకపుడి. బాబురావు. చాట్ల. లక్ష్మయ్య.గడ్డం. శ్రీనివాసరా వు.కటారపు. కన్నయ్య. ఇంటూరి. ప్రవీణ్. వనమాల. గురవయ్య. కొమ్ము. శ్రీను. మన్నెం. రమేష్.జక్కులూరి. వెంకటేశ్వర్లు. వేల్పుల. కాంతయ్య.సిపి ఎం నాయకులు ఓటేం పూడి. అంకులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి మైలవరం :** స్థానిక అంబేద్కర్,బాబు జగజ్జీవన్ రావు విగ్రహాలకు ఎమ్మెల్యే వసంత కష్ణ ప్రసాద్ పూలమాలలు వేశారు. కాంగ్రెస్ పార్టీ ,తెదేపా,జనసేన నాయకులు,గణపవరం విద్యుత్ సబ్స్టేషన్ వద్ద అంబేద్కర్ జయంతిని నిర్వహించారు.


విజయవాడలో మాట్లాడుతున్న మేరుగు నాగార్జున


విద్యాధరపురంలోని ఆర్‌టిసి వర్క్‌షాపులో...



నందిగామలో...


జగ్గయ్యపేటలో...

వేసవిలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- కృష్ణా జిల్లా రెవెన్యూ అధికారి ఎం.వెంకటేశ్వర్లు

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా) : వేసవిలో అగ్ని ప్రమాదాలు సంభవించే అవకాశం ఎక్కువగా ఉంటుందని కాబట్టి ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా రెవెన్యూ అధికారి ఎం.వెంకటేశ్వర్లు సూచించారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర విపత్తు స్పందన మరియు అగ్నిమాపక సేవల శాఖ ల ఆధ్వర్యంలో శుక్రవారం నుండి ప్రారంభమైన అగ్ని మాపక వారోత్సవాల కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా రెవెన్యూ అధికారి ఎం.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ వేసవిలో అగ్ని ప్రమాదాలు సంభవించే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని ఇవి సంభవించినప్పుడు ప్రజలు ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలో తెలియ చెప్పేందుకు ప్రతి ఏడాది వారం రోజులు పాటు ఈ వారోత్సవాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఒకవేళ అనుకోకుండా అగ్ని ప్రమాదం సంభవిస్తే వెంటనే దగ్గర్లో ఉన్న అగ్ని మాపక శాఖ కు సమాచారం ఇవ్వాలన్నారు.అలాగే గహాల్లో మహిళలు వంట చేసే టప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఏప్రిల్ 14 వ తేదీ నుండి 20 వ తేదీ వరకు అగ్ని మాపక వారోత్సవాలు నిర్వహించనున్నట్లు జిల్లా అగ్నిమాపక అధికారి ఏ వి.శంకర రావు తెలిపారు. , అగ్నిమాపక దినోత్సవం సందర్భంగా ఈ సంవత్సరం అగ్ని ప్రమాదములలో అశువులు బాసిన అగ్ని వీరులకు శ్రద్ధాంజలి ఘటించారు.అనంతరం వారోత్సవాల సందర్భంగా అగ్నిమాపక కేంద్రం లో అగ్నిమాపక పరికరాలపై ఎక్సిబిషన్ ఏర్పాటు చేసి శ్రీ బాలాజీ విధ్యాలయం వారి విద్యార్ధులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం లో మచిలీపట్నం అగ్నిమాపక కేంద్రం యొక్క సహాయక జిల్లా అగ్నిమాపక అధికారి సీనియర్ లీడింగ్ ఫైర్ మెన్ .ఎ.వెంకటేశ్వరరావు, బి. నరసింహ రావు మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



చెక్కు అందిస్తున్న ఎంఎల్ఎ రమేష్‌బాబు

ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కు పంపిణీ

ప్రజాశక్తి-అవనిగడ్డ : మండల పరిధిలోని వేకనూరు పంచాయతీ వారుపాలెం కు చెందిన నాగయ్యకు రెండు లక్షల రూపాయల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు శుక్రవారం పార్టీ కార్యాలయం వద్ద అందజేశారు. ఈ కార్యక్ర మంలో కష్ణ ఎన్టీఆర్ గుంటూరు జిల్లాల రైతు విభాగం సమన్వయకర్త కడవకొల్లు నరసింహారావు, ఎంపీపీ దొంగల సుమతీ దేవి, సర్పంచ్ గో రుముచ్చు, ఉమా పార్టీ నియోజకవర్గ అధికార ప్రతినిధి సింహాద్రి వెంకటేశ్వరరావు, జడ్పీటిసి చింతలపూడి లక్ష్మీనారాయణ, మండల పార్టీ కరీంనగర్ రేపల్లె శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు

ఘనంగా బాలు జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి-అవనిగడ్డ : అవనిగడ్డ లోని శ్రీలంకమ్మ అమ్మవారి టెంపుల్ మాజీ ఛైర్మన్ వైసీపీ నాయకులు చింతలపూడి బాల భాస్కరరావు(బాలు) జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. అవనిగడ్డ నుండి ఎడ్ల లంక వెళ్లే రహదారి పక్కన ఉన్న వారి మామిడి తోటలో ఈ వేడుకలు నిర్వహించగా బాలు చేత కేక్ కట్ చేయించి ఆయనకు పలువురు వైసిపి నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీటిసి చింతలపూడి, లక్ష్మీనారాయణ, నాగాయలంక, జడ్పీటిసి మోకా బుచ్చిబాబు, రాష్ట్ర ఔట్సోర్సింగ్ డైరెక్టర్ మద్ది చిన్న, పులిగడ్డ సర్పంచ్ దాసరి విజయ్ కుమార్, అవనిగడ్డ దేవాలయాల ఎగ్జిక్యూటివ్ అధికారి పి సీతారామయ్య పాల్గొన్నారు.

మెరిట్ విద్యార్థినికి నగదు ప్రోత్సాహం

ప్రజాశక్తి-అవనిగడ్డ : దివిసీమ బీంజి అసోసియేషన్ ఆధ్వర్యంలో పదవ తరగతిలో 587 మార్కులు సాధించిన త్రిబుల్ ఐటీ విద్యార్థిని హారిక ప్రవల్లికాకు రూ 10,000 నగదు ప్రోత్సాహక బహుమతిని అందజేశారు. శుక్రవారం అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని అవనిగడ్డ పంచాయతీ పరిధిలోని కోటగిరి లంకలో అసోసియేషన్ కార్యాలయంలో అసోసియేషన్ ప్రతినిధులు కోలాబత్తిన గోపాలం మాజీ ఎంపీపీ దిడ్ల ప్రసాద్ చేతులు మీదుగా విద్యార్థిని తండ్రి హారిక బుజ్జి బాబుకు అందజేశారు. ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ అసోసియేషన్ ఏర్పడిన దగ్గర నుంచి నిర్వాహకులు పోలావత్తిన బిపిని చంద్రపాల్ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం పేద విద్యార్థులకు నగదు



విద్యార్థిని తల్లికి నగదు బహుమతి అందజేస్తున్న దిడ్ల ప్రసాద్

ప్రోత్సాహక బహుమతులు అందించడం అభినంద నీయమన్నారు. ఈ కార్యక్రమంలో పరుచూరి శ్రీనివాస రావుతో పాటు పలువురు అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

వాటర్ కూలర్ ప్రారంభం

ప్రజాశక్తి- ఘంటసాల : ఘంటసాల మండల పరిధిలోని గోగినేని పాలెం గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి పురస్కరించుకుని గ్రామంలో ఉన్న అంబేద్కర్ విగ్రహ ప్రాంగణంలో కుంపటి చిన్న బిక్షం - అవ్వమ్మ వాళ్ళ జ్ఞాపకార్థం వారి మనవడు కుంపటి సుబ్బారావు రూ 15 వేల ఆర్థిక సహకారంతో ఏర్పాటు చేసిన వాటర్ కూలర్ ఫ్రిడ్జ్ ను శుక్రవారం ప్రారంభించారు. బీఎస్పీ గ్రామ నాయకులు గరికముక్కు నాగేశ్వరరావు చేతుల మీదగా ఈ వాటర్ కూలర్ ఫ్రిడ్జ్ ను ప్రారంభించారు. ప్రముఖ రాజకీయ నాయకులు పరుచూరి సుభాష్ చంద్రబోస్, టిడిపి మండల అధ్యక్షులు తుమ్మల చౌదరి బాబు, శ్రీకాకుళం ఎంపీటీసీ సభ్యులు తాడికొండ వెంకటేశ్వరరావు, శ్రీకాకుళం సర్పంచ్ ముప్పనేని రవిప్రసాద్, పాల్గొన్నారు.

చీరల పంపిణీ

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : స్థానిక లయన్స్ సేవా భవనం నందు శుక్రవారం మేరుగు జయలక్ష్మి జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యుల సహకారంతో 60 మంది నిరుపేద మహిళలకు చీరల పంపిణీ, అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు లయన్స్ క్లబ్ అధ్యక్షులు సింగంశెట్టి ఆది నారాయణ తెలిపారు. లయన్స్ క్లబ్ సభ్యులు, దాతల కుటుంబ సభ్యులు పాల్గొన్నట్లు తెలిపారు.

మూడో రోజుకు రిలే దీక్షలు

ప్రజాశక్తి-అవనిగడ్డ : అవనిగడ్డ కోడూరు ప్రధాన రహదారి నిర్మాణ పనులు వెంటనే చేపట్టాలని డిమాండ్ చేస్తూ నియోజకవర్గ జనసేన పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రిలే దీక్షలు మూడో రోజుకు చేరాయి. శు క్రవారం మోపిదేవి మండలానికి చెందిన మండల పార్టీ కార్యకర్తలు దీక్షలో కూర్చున్నారు. జిల్లా పార్టీ అధ్యక్షులు బండ్రెడ్డి రామకృష్ణ ఈ కార్యక్రమంలో పాల్గొని దీక్షలకు సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాలుగు సంవత్సరాల నుండి రబ్బర్ స్టాంప్ ఎమ్మెల్యే ఈ రోడ్డును వేయించలేక పోయారని, జనసేన ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఈ రోడ్డు వేయించే బాధ్యత తీసుకుంటామని చెప్పారు, వచ్చే ఎన్నికల్లో అవనిగడ్డ నియోజకవర్గంలో గెలిచేది జనసేన పార్టీ అని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మత్స్యకార వికాస విభాగ కమిటీ కార్యదర్శి లంకె యుగంధర్, నూకల లక్ష్మయ్య జిల్లా పార్టీ అధికార ప్రతినిధి రాయపూడి వేణుగోపాలరావు, ఉపాధ్యక్షులు మత్తి వెంకటేశ్వరరావు, సీనియర్ నాయకులు బచ్చు వెంకట్ నాథ్, మోపిదేవి మండల పార్టీ అధ్యక్షులు పోషణపు రత్న గోపాల్, అవనిగడ్డ మండల పార్టీ అధ్యక్షులు గుడివాకు శేషుబాబు పాల్గొన్నారు

అగ్నిమాపక వారోత్సవాలు ప్రారంభం

ప్రజాశక్తి-అవనిగడ్డ : అగ్ని ప్రమాదాలు నివారించే దానికి అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో ప్రతి ఏడాది నిర్వహించే కార్యక్రమంలో భాగంగా శుక్రవారం నుండి 20వ తేదీ వరకు జరిగే అగ్నిమాపక వారోత్సవాలను ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రమాదాలు జరగకుండా ప్రతి ఒక్కరు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. అగ్ని ప్రమాదాలు జరగకుండా పాటించాల్సిన జాగ్రత్తలను వివరిస్తూ ప్రతి గ్రామంలో ప్రచారం నిర్వహించాలని తెలిపారు. పాఠశాలలు ఆసుపత్రులు వాణిజ్య సముదాయాల్లో గోదాములు గిడ్డంగులలో అగ్ని ప్రమాదాలు జరగకుండా నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ సందర్భంగా ప్రచార కరపత్రాలను ఆవిష్కరించారు. అనంతరం అగ్నిమాపక కేంద్రం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కృష్ణ ఎన్టీఆర్ గుంటూరు జిల్లాల రైతు విభాగం సమన్వయకర్త కడవకొల్లు నరసింహారావు, ఫైర్ ఆఫీసర్ ప్రసాద్ ప్రసాద్ రావు సిబ్బంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తుంగల సుమతీ దేవి, సర్పంచ్ గో రుముచ్చు ఉమా, పార్టీ నియోజకవర్గ అధికార ప్రతినిధి సింహాద్రి వెంకటేశ్వరరావు, మండల పార్టీ కన్వీనర్ రేపల్లె శ్రీనివాసరావు, మండల కో ఆప్షన్ సభ్యులు షేక్ నజీర్ భాష తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి - మొవ్వ** : అగ్నిమాపక వారోత్సవాలు శుక్రవారం ప్రారంభమ య్యాయి. ఈ కార్యక్రమాన్ని తాసిల్దార్ సిహెచ్ వీరాంజ నేయ ప్రసాద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా అగ్నిమాపకకేంద్ర కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ అగ్ని ప్రమాదాలను అరికట్టడంలో సిబ్బంది చూపిస్తున్న సాహసాన్ని అభినందించారు.ఈ ఏడాది ఎండలు, గాలులు విపరీతంగా వేస్తుండటంతో అధికంగా అగ్ని ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నందున ప్రజలందరూ జాగ్రత్తగా ఉండాలని సూచించారు. అలాగే సిబ్బంది కూడా అప్రమత్తంగా ఉండాలని కోరారు. ఈ సందర్భంగా ఫైర్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన అగ్ని ప్రమాదాల నివారణకు వినియోగించే పలు రకాల పరికరాల ఎగ్జిబిషన్ తిలకించారు. ఆయనతోపాటు ఎస్ఎఫ్ఓ కె వెంకటేశ్వరరావు, సిబ్బంది పాల్గొన్నారు.



అవనిగడ్డలో...



మొవ్వలో...

ఆరుగురు జూదరుల అరెస్టు

ప్రజాశక్తి ఘంటసాల : ఘంటసాల మండల పోలీసు స్టేషన్ పరిధిలోని శ్రీకాకుళంలో కోడిపందాలు నిర్వహిస్తున్నట్లు ఎస్ఐ శ్రీనివాసుకు అందిన విశ్వసనీయ సమాచారంతో పోలీసు సిబ్బందితో కలిసి ఎస్ఐ శుక్రవారం ఆకస్మిక దాడి చేశారు. ఈ దాడిలో ఆరుగురు పందెంరాయుళ్లను అరెస్టు చేయడంతో పాటు ఒక కోడిపుంజును, రూ.6,150ల నగదును స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై శ్రీనివాసు మాట్లాడుతూ ఘంటసాల పోలీస్ స్టేషన్ పరిధిలో పేకాట, కోడిపందాలు, జూదాలు, చిత్తులాటలు, ఆడేవారి పై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. స్టేషన్ పరిధిలో ఎక్కడైనా అసాంఘిక కార్యకలాపాలు జరిగితే పోలీసులకు సమాచారం ఇవ్వాలని మండల ప్రజలను ఎస్సై కోరారు.

సెలూన్ వివాదంలో పలువురు అరెస్టు

ప్రజాశక్తి-అవనిగడ్డ : అవనిగడ్డలో ఢిల్లీకి చెందిన కొందరు ముస్లింలు కార్పొరేట్ స్థాయి సెలూన్ ఏర్పాటు చేయడంతో దానిని వ్యతిరేకించిన నాయి బ్రాహ్మణ సంఘం సభ్యులు వారికి మద్దతు తెలిపిన జనసేన పార్టీ మండల పార్టీ అధ్యక్షులు గుడివాడ శేషుబాబును పోలీసులు అరెస్టు చేశారు. శుక్రవారం సెలూన్ ప్రారంభించనున్న నేపథ్యంలో నాయి బ్రాహ్మణ సంఘం వారు షాపు ప్రారంభించడానికి వీల్లేదని దాని ద్వారా తమ ఉపాధి దెబ్బతింటుందని ఆరోపిస్తూ షాపు ఓపెనింగ్ అడ్డుకునేందుకు ప్రయత్నం చేశారు. వారికి జనసేన పార్టీ నుండి శేషుబాబు మద్దతు తెలపడంతో పోలీసులు రంగ ప్రవేశం చేసి ఆందోళన చేస్తున్న వారిని అడ్డుకొని పోలీస్ స్టేషన్ కు తరలించడంతోపాటు శేష బాబును కూడా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ తరలించారు. కొద్దిసేపు ఉధత వాతావరణం ఏర్పడగా పోలీసులు ఆందోళనకారులతో జనసేన పార్టీ నాయకులతో చర్చించి వారికి నచ్చజెప్పి పంపి వేశారు. ఎట్టకేలకు పోలీసులు ఈ వివాదాన్ని పరిష్కరించారు. కా గఅరెస్ట్ అయిన వారిలో నాయి బ్రాహ్మణ సంఘం సభ్యులు అవనిగడ్డ బ్రహ్మయ్య, పరిచే జయప్రకాష్, అవనిగడ్డ రమేష్, ఆమనగడ్డ శ్రీనివాసరావు, అవనగడ్డ విచ్చేస్వరరావు, నారే పాలెం నాని అవనిగడ్డ రంగనాథ్ ఉన్నారు

రేపు ఉచిత దంతవైద్య శిబిరం

ప్రజాశక్తి-ఉయ్యూరు : రెయిన్బో డెంటల్ కేర్ ఆద్వర్యంలో ఆదివారం ఉచిత దంత వైద్య శిబిరం నిర్వహిస్తున్న ట్టు డాక్టర్ కాజా తెలిపారు. శుక్రవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ రెయిన్బో డెంటల్ కేర్ ప్రథమ వార్షికోత్సవం పురస్కరించుకుని నిర్వహిస్తున్న ఈ శిబిరంలో దం త సంరక్షణ, తీసుకోవలసిన జాగ్రత్తలు, దంతాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించి. దంత పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా మందులు, పేస్టులు అందజే యనున్నట్లు తెలిపారు. ఉయ్యూరు పరిసర గ్రామాల ప్రజలు ఈ అవకాశం సద్విని యోగం చేసుకోవాలని విజ్ఞప్తిచేశారు.



క్రికెట్ కిట్ అందజేత

ప్రజాశక్తి-మోపిదేవి : శ్రీరామా వెల్ఫేర్ సొసైటీ కన్వీనర్ తోట శ్యామ్ కిషోర్ నాయుడు క్రికెట్ జట్టుకు క్రికెట్ కిట్టును అంద జేశారు. మోపిదేవి మండల పరిధిలోని పెదకళ్లేపల్లి గ్రామానికి చెందిన జట్టుకు శుక్రవారం సాయంత్రం క్రికెట్ కిట్టు ను అందించారు. పెదకళ్ళేపల్లిలో త్వరలో జరగనున్న క్రికెట్ పోటీల నేపథ్యంలో శ్యామ్ కిషోర్ క్రికెట్ కిట్టు ను బహుకరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రముఖులు తోట కష్ణాంజనేయులు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గ్రామ కన్వీనర్ గండు దుర్గారావు, గ్రామ సచివాలయ కన్వీనర్ కొండేటి రమేష్, 6 వ వార్డు సభ్యులు అనుమకొండ చిన వాసు, క్రికెట్ పోటీల నిర్వాహకులు అనుమకొండ చిన్న, తోట హర్ష తదితరులు పాల్గొన్నారు.













వి.శ్రీనివాసరావు


రామకృష్ణ


బాబూరావు


శంకర్


కాశీనాథ్



కోటేశ్వరరావు

మోడీ..దిగిపో...

- నినాదాలతో హోరెత్తిన బెజవాడ
- సిపిఎం, సిపిఐ శ్రేణులతో భారీ బైక్ ర్యాలీ
- అంబేద్కర్‌కు కరత్, బినయ్ నివాళి
- అలరించిన నృత్య ప్రదర్శనలు

ప్రజాశక్తి-విజయవాడ

"ప్రజా వ్యతిరేక, నిరంకుశ, మతోన్మాద బిజెపి-మోదీని సాగనంపుదాం, దేశాన్ని కాపాడుకుందాం" అన్న నినాదంతో సిపిఎం, సిపిఐ ఆధ్వర్యాన శుక్రవారం విజయవాడలో ప్రచార భేరీ ప్రారంభమైంది. ఈ ప్రచార భేరిని సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు ప్రకాష్ కరత్, సిపిఐ జాతీయ కార్యదర్శి బినయ్ విశ్వం ప్రారంభించారు. ఈ సందర్భంగా విజయవాడ ఎంబి విజ్ఞాన కేంద్రంలో సభ జరిగింది. ముందుగా తుమ్మలపల్లి కళాక్షేత్రం వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి ప్రకాష్ కరత్, బినయ్ విశ్వం, సిపిఎం, సిపిఐ రాష్ట్ర కార్యదర్శులు వి.శ్రీనివాసరావు, కె.రామకృష్ణ తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కళాక్షేత్రం నుండి పోలీస్ కంట్రోల్ రూమ్, కారల్ మార్క్స్ రోడ్, మ్యూజియం రోడ్డు మీదుగా ఎంబి విజ్ఞాన కేంద్రం వరకు భారీ బైక్ ర్యాలీ జరిగింది. భారీ జెండాలు, బ్యానర్లను రెండు పార్టీల శ్రేణులు చేపట్టి ప్రదర్శనలో ఉత్సాహంగా పాల్గొన్నాయి. ఎండను సైతం లెక్కచేయకుండా ప్రదర్శన సాగింది. మోడీ ప్రభుత్వ వ్యతిరేక నినాదాలతో నగరం హోరెత్తింది. భారీ సంఖ్యలో రెండు పార్టీల శ్రేణులు ప్రదర్శనలో పాల్గొన్నాయి. పలు ప్రజా సంఘాలకు చెందిన కార్యకర్తలు కూడా మద్దతుగా పాల్గొన్నారు. అనంతరం ఎంబి విజ్ఞాన కేంద్రంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు, సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దోనేపూడి శంకర్ అధ్యక్షతన సభ జరిగింది. ఈ సభలో కరత్, విశ్వం,వి.శ్రీనివాసరావు, కె.రామకృష్ణ మాట్లాడారు. సిపిఎం సీనియర్ నాయకులు పి.మధు, సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కె.శ్రీదేవి, సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి.దుర్గాభవానీ, సిపిఎం ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శి డివి.కృష్ణ, విజయవాడ సెంట్రల్, వెస్ట్ కార్యదర్శులు బి.రమణారావు, బోయి సత్యబాబు, నగర నాయకులు పి.కృష్ణ, సిపిఐ నగర నాయకులు లంకా దుర్గారావు, నక్కా వీరభద్రరావు, పి.దుర్గాంబ పాల్గొన్నారు. ముందుగా వక్తలను సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు దోనేపూడి కాశీనాథ్ వేదికపైకి ఆహ్వానించగా, సిపిఐ నగర కార్యదర్శి జి.కోటేశ్వరరావు వందన సమర్పణ చేశారు. ప్రకాష్ కరత్, బినయ్ విశ్వం ప్రసంగాలను ప్రజాశక్తి పూర్వపు అసిస్టెంట్ ఎడిటర్ ఎస్.వెంకట్రావ్ తెలుగులోకి అనువదించారు. ఉమ్మడి ప్రజానాట్యమండలి నేతలు, కళాకారులు అనిల్, అనీఫ్, అప్పన్న, పి.చంద్రానాయక్, సిహెచ్.పెంచలయ్య, ఆర్.పిచ్చయ్య, కేవీ భాస్కరరావు, బాషా తదితరులు అభ్యుదయ గీతాలను ఆలపించారు. అంబేద్కర్ ఆలోచనలపై విద్యార్థినులు చేసిన నృత్యగీతాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.


ర్యాలీలో పాల్గొన్న సిపిఎం, సిపిఐ నేతలు





గేయాలు ఆలపిస్తున్న పిఎన్ఎం కళాకారులు

మృతుల కుటుంబాలకు ఎమ్మెల్సీ పరామర్శ

ప్రజాశక్తి-కంచికచర్ల: సరదాగా ఈతకు వెళ్లి కృష్ణానదిలో ప్రమాదవశాత్తూ పడి మృతిచెందిన ఇద్దరు విద్యార్థుల కుటుంబాలను ప్రభుత్వం తరపున అన్నివిధాలా ఆదుకుంటామని ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణ్‌కుమార్ అన్నారు. శుక్రవారం పరిటాలలో బాధిత కుటుంబాల ఇళ్లకు వెళ్లిన ఎమ్మెల్సీ బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా మృతిచెందిన ఇద్దరు విద్యార్థులకు ఒక్కో కుటుంబానికి తనవంతు సహాయంగా రూ.5 లక్షలు చొప్పున అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలకు శెలవు రోజు కావటంతో సరదాగా గడిపేందుకు కష్ణా నది లో ఈతకు వెళ్లి ఇద్దరు యువకులు మతి చెందటం బాధాకరమన్నారు. ప్రభుత్వం నుండి కూడా బాధిత కుటుంబాలను అన్నివిధాల ఆదుకునేలా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ యద్దనపూడి ఆనంద జ్యోత్స్న, వైసిపి నాయకులు చింతా రవి, మాగంటి వినయ్, మార్త శ్రీనివాసరావు, వేమా సురేష్ బాబు,రామకష్ణ, వేల్పుల రమేష్, సిఐ ఐవి నాగేంద్ర కుమార్ తదితరులు పాల్గొన్నారు.

కేన్సర్ బాధితునికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి-భవానీపురం: గుణదలకు చెందిన బంగారు తేజాచారి, స్వర్ణ దంపతుల కుమారుడు యశ్వంత్ కుమార్ (9) కేన్సర్‌తో బాధపడుతున్నాడు. వైద్య ఖర్చుల నిమిత్తం విశ్వసాయి టౌన్‌షిప్స్ ఎండి గుణాల కృష్ణహేమంత్ రూ.22 వేలు నగదును విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ తోలేటి శ్రీకాంత్ చేతుల మీదుగా శుక్రవారం బాధిత కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో జవ్వాధి సుధీర్, పూసులురి దుర్గాప్రసాద్, కోసూరి రమేష్, చిప్పాడ అవినాష్ పాల్గొన్నారు.



నూతన సొబగులతో కృష్ణవేణి విగ్రహం

ప్రజాశక్తి-విజయవాడ: కృష్ణానది తీరాన ప్రకాశం బ్యారేజీ వద్ద కృష్ణవేణి మాత విగ్రహానికి మానాశికం పట్టీలు కలశంలను ప్రజలను ఆకట్టుకునే విధంగా నూతన సొభగులతో తీర్చిదిద్దినట్లు జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు తెలిపారు. ప్రకాశం బ్యారేజ్ వద్ద మరమ్మతుల అనంతరం నూతన సొబగులతో తీర్చిదిద్దిన కృష్ణవేణి మాత విగ్రహాన్ని శుక్రవారం కలెక్టర్, మున్సిపల్ కమీషనర్ స్వప్నిల్ దినకర్ పుడ్కర్, ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాసరావు, నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి ప్రారంభించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ఇటీవల కృష్ణావేణి విగ్రహం, ప్రాంగణాన్ని గమనించిన సిఎం పూర్వ వైభవాన్ని తీసుకురావాలని ఆదేశించారన్నారు. దీంతో కనకదుర్గ దేవస్థానం నిధులు రూ.3.10 లక్షలతో కృష్ణావేణి విగ్రహానికి మరమ్మతులు నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కనకదుర్గ దేవస్థానం చైర్మన్ కర్నాటి రాంబాబు, ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ డి.భ్రమరాంబ, ఇఇ ఎల్ రమ, జలవనరుల శాఖ ఇఇ కృష్ణరావు దుర్గామల్లేశ్వర దేవస్థానం జలవనరుల శాఖ సిబ్బంది పాల్గొన్నారు.



జిల్లావ్యాప్తంగా అంబేద్కర్‌కు ఘననివాళి

ప్రజాశక్తి-యంత్రాంగం

భారత రాజ్యాంగ నిర్మాత, బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 132వ జయంతి వేడుకలు జిల్లాలోని పలు ప్రాంతాల్లో శుక్రవారం జరిగాయి. **మచిలీపట్నం రూరల్ :** జనసేన పార్టీ కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి జనసేన పార్టీ ఇన్‌ఛార్జి బండి రామకృష్ణ, నాయకులు, జనసైనికులు ఘనంగా నివాళులర్పించారు. గడ్డం రాజు, మహమ్మద్ సమీర్, బొమ్మసాని నరేష్, గళ్లా తిమోతి, వంపుగడవల చౌదరి, జన్ను నాగరాజు, మహమ్మద్ భాషి, కొంద మేస్త్రి, కర్రీ మహేష్, లంకె శ్రీనివాస్, చిట్టూరి శివప్రసాద్ పాల్గొన్నారు. **బంటుమిల్లి :** కొమ్మారెడ్డి ఇంగ్లీషు మీడియం హైస్కూలులో పాఠశాల డైరెక్టర్ కొమ్మారెడ్డి కిశోర్ నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. సిపిఎం ఆధ్వర్యంలో ములపర్రు సర్పంచి బొడ్డు మంగమ్మ, మండల కార్యదర్శి మాజేటి శివ శ్రీనివాసరావు, నాయకులు గౌరిశెట్టి నాగేశ్వరరావు, లంకదాసుల అజయ్ ఘోష్, దాసరి సాల్మన్ రాజు, బొడ్డు నాగరాజు, పొదిలి వెంకన్న, వెంట్రపాటి రాంబాబు, వంగల రాజు, చొప్ప బాజీ పాల్గొన్నారు. **గూడూరు :** గూడూరుగ్రామంలోని నగరం దళితవాడలో రాష్ట్ర గృహనిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్, ఆయన తనయుడు జోగి రాజీవ్ అంబేద్కర్‌కు ఘనంగా నివాళులర్పించారు. పెడన మున్సిపల్ చైర్ పర్సన్ బళ్లా జ్ఞాన లింగ జ్యోత్స్న రాణి, వైస్ ఛైర్మెన్లు ఎం.డి. ఖాజా, బైలపాటి జ్యోతి, జెడ్పీటీసీ వేముల సురేష్ రంగబాబు, మున్సిపల్ కమిషనర్ ఎం.అంజయ్య, స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ కారుమంచి కామేశ్వరరావు, మండల పట్టణ వైసిపి అధ్యక్షులు తలుపుల వెంకట కృష్ణారావు, బందారు మల్లిఖార్జునరావు, ఫ్లోర్ లీడర్ కటకం ప్రసాద్, కౌన్సిలర్లు, స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు. **మచిలీపట్నం రూరల్ :** కృష్ణా యూనివర్సిటీలోఉపకులపతి ప్రొఫెసర్ కె.రామమోహనరావు నివాళులర్పించారు. రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎం.రామిరెడ్డి అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు. **కలెక్టరేట్(కృష్ణా) :** జిల్లా సాంఘిక సంక్షేమశాఖ ఆధ్వర్యంలో స్థానిక జిల్లా పరిషత్ సమావేశపు హాలులో జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఉప్పాల హారిక, జాయింట్ కలెక్టర్, జిల్లా ఇన్‌ఛార్జి కలెక్టర్ డాక్టర్ అపరాజిత సింగ్ సందేశం ఇచ్చారు. దళిత సంఘాల నాయకులు బి.రామారావు, కొడాలి శర్మ, బూరుగుల రామారావు, అధ్యాపకురాలు గుంటూరు మేరి కృష్ణాబాయి, బేతపూడి మనోహర్ మాట్లాడారు. సాంఘిక సంక్షేమశాఖ డిడి సరస్వతి సభకు స్వాగతం పలికారు. డిఆర్ఒ ఎం.వెంకటేశ్వర్లు, జిల్లా బిసి సంక్షేమాధికారి ఎ.శ్రీనివాసరావు, జిల్లా గిరిజన అధికారి ఫణి దూర్జటి. సంక్షేమ హాస్టళ్ల కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు. తొలుత జెసి డాక్టర్ అపరాజిత సింగ్, నగర మేయర్ మోకా వెంకటేశ్వరమ్మ, ముడా ఛైర్ పర్సన్ బోర్రా నాగదుర్గ భవాని, వైసిపి యువనాయకులు పేర్ని కిట్టు, డిఆర్వో ఎం.వెంకటేశ్వర్లు, సాంఘిక సంక్షేమశాఖ డిడి సరస్వతి దళిత నాయకులతో కలిసి స్థానిక లక్ష్మీటాకీస్ సెంటరులో అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించారు. టిడిపి ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో మాజీ మంత్రి, పొలిట్ బ్యూరో సభ్యులు కొల్లు రవీంద్ర, మాజీ డిప్యూటీ స్పీకర్ బూరగడ్డ వేదవ్యాస్ నివాళులర్పించారు. గొర్రెపాటి గోపీచంద్, మరకాని సమతా కీర్తి, దేవరపల్లి అనిత, బురక బాలాజీ,యువరాజు, బందారు నాని, కొడాలి అంజయ్య , మోసయ్య, కిషోర్, వసంత కుమారి,నాగమ్మ ,చిన్నం శేఖర్ , చిలీ సుమన్ , జ్యోతి బాబు , గోపు సత్యనారాయణ , మరగాని పరబ్రహ్మం ,ఇలియాస్ షా ష , పిప్పళ్ళ వెంకన్న గారు, సలీం, అయ్యప్ప, గుమ్మడి విద్యాసాగర్ పాల్గొన్నారు. **గన్నవరం :** గన్నవరం ఎమ్మెల్యే డాక్టర్ వల్లభనేని వంశీమోహన్ కార్యాలయంలో వైసీపీ మండల అధ్యక్షులు పడమట సురేష్ ఆధ్వర్యంలో నాయకులు నివాళులర్పించారు. ఎంపీపీ అనగాని రవి, జెడ్పీటీసీ సభ్యురాలు అన్నవరపు ఎలిజబెత్ రాణి, క్రిస్టియన్ మైనారిటీ సంఘం జిల్లా అధ్యక్షులు జయరాజు మాట్లాడారు. వైస్ ఎంపీపీ శివ నాగరాజుకుమారి, కేసరపల్లి సర్పంచ్ లక్ష్మీమౌనిక, అల్లాపురం సర్పంచ్ డొక్కు వెంకన్న బాబు, మెండెం రాంబాబు, నీలం ప్రవీణ్ కుమార్, కైలే శివ కుమార్, గోన్నూరు సీమయ్య, తిరివీధి రంగారావు, సర్నాల ఆంజనేయులు, చీలి నాగరాజు, లుకాక ప్రసాద్, కాసరనేని గోపాలరావు, కొల్లి రాజశేఖర్, మేచినేని బాబు, అరుణ కుమారి, నిడమర్తి నాగేశ్వరరావు పాల్గొన్నారు. **ఉయ్యూరు :** ఐదో వార్డులో మాజీ ఎమ్మెల్సీ వై.వి.బి.రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో కౌన్సిలర్ పరిమి సలోమి సంతోషి, పరిమి భాస్కర్ కుమార్, ఉయ్యూరు గణేష్, జంపన వీర శ్రీనివాస్, రాజులపాటి ఫణి, అజ్మతుల్లా, కౌన్సిలర్ పల్యాల శ్రీనివాస్, బూరెల నరేష్, కాగిత కొండ(జేమ్స్), నడిమింటి పైడయ్య, శ్రీను, ఏసు పాదం పాల్గొన్నారు. **గన్నవరం (హనుమాన్ జంక్షన్) :** బాపులపాడు ఇందిరానగర్, ఎంపీడీవో కార్యాలయం ఎదుట అంబేద్కర్ విగ్రహాలకు ఎపి నాటక అకాడమీ డైరెక్టర్ నక్కా గాంధీ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. సర్పంచ్ సరిపల్లి కమల భాయ్, జెడ్పీటీసీ కొమరవెల్లి గంగ భవాని, ఎంపీపీ యర్రగొర్ల నగేష్ వైస్ ఎంపీపీలు తదితరులు పాల్గొన్నారు. **గుడివాడ :** స్థానిక గౌరీశంకరపురంలోని అంబేద్కర్ మెమోరియల్ భవన్‌లో ఆదిమాంధ్ర సంఘం జిల్లా అధ్యక్షులు పొంగులేటి జయరాజు, ఆర్‌టిసి డియం రాజేష్, మున్సిపల్ కమిషనర్ పి.జె సంపత్‌కుమార్‌లు నివాళులర్పించారు. స్థానిక నాగవరప్పాడులో జిల్లా జైభీమ్ ఎస్‌సి, ఎస్‌టి వెల్ఫేర్ సోసైటీ ఆధ్వర్యంలో మాజీ ఐఎఫ్ఎస్ కాకోల్లు భస్మాకరరావు నివాళ్ళులర్పించారు నెహ్రూచౌక్ సెంటర్‌లో హిందూ మాల, క్రిస్టియన్ మాలల పరిరక్షణ సమైక్య సంఘం రాష్ట్ర అధ్యక్షులు కర్రా గాబ్రియేలు ఆధ్వర్యంలో మజ్జిగా కేంద్రాన్ని చిలుకూరి రాజేంద్రప్రసాద్, ఉప్పలేటి రారాజు, విఆర్ఓ అజయ్ ప్రారంభించారు. స్థానిక శరత్ థియేటర్‌లో మాజీ మంత్రి, స్థానిక ఎమ్మెల్యే కొడాలి శ్రీవెంకటేశ్వరరావు(నాని) నివాళులర్పించారు. వైసీపీ పట్టణ అధ్యక్షుడు గొర్ల శ్రీను, కారే జోషప్, మదాసు వెంకటలక్ష్మి, తోట రాజేష్, రేమల్లి నీలాకాంత్, నాయకులు మామిళ్ళ ఏలిషా, వెంపటి సైమన్, చింతల భాస్కర్, పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. జనసేన నాయకుడు మాచర్ల రామకృష్ణ(ఆర్.కె) ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీచేశారు. ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర నాయకులు కంచర్ల సుధాకర్ ఆధ్వర్యంలో వెంపటి సైమన్, అత్తాటి సాల్మన్, విక్టర్‌పాల్, మమిళ్ళ ఏలిషా, కలపాల బాబురావు నివాళులర్పించారు. బిఎస్‌పి ఆధ్వర్యంలో నియోజకవర్గ ఇన్‌చార్జి వారా పాపారావు, జిల్లా కార్యదర్శులు బోసుబాబు, దారం కరుణాకర్ నివాళులర్పించారు. గుడివాడ రూరల్ మండలం బిళ్ళపాడులో దళిత సంఘాల నాయకులు కర్రే వెంకటగిరి, మెండు జోజిబాబు, డాల్ఫిన్, శాస్త్రి, నాంచారయ్య వృద్ధులకు దుస్తులు పంపిణీచేశారు. స్థానిక ఎన్జీఓ హోమ్‌లో ఎపి షెడ్యూల్డ్ కులాల సంక్షేమ సంఘం కృష్ణా జిల్లా ఆధ్వర్యంలో రక్తదానం శిభిరాన్ని అధ్యక్ష కార్యదర్శులు రేమల్లి సునీల్‌కుమార్, వాసుపల్లి రాజారావు, కంచర్ల మహేష్‌లు నిర్వహించారు. జి.రాజేంద్రప్రసాద్, . రామారావు, రవికుమార్, డేవిడ్‌రాజు పాల్గొన్నారు. **పెదపారుపూడి :** జనసేన పార్టీ పామర్రు నియోజకవర్గ ఇన్చార్జి తాడిశెట్టి నరేష్ ఆధ్వర్యంలో నాయకురాలు గోవారి పవిత్ర నివాళులర్పించారు. పెదపారుపూడి, గురువిందగుంట, మహేశ్వర పురం, దూళవానిగూడెం, తంబలంపాడు, నాగాపురం, సోమవరప్పాడులో పామర్రు ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్ నివాళులర్పించారు. సీనియర్ నాయకులు గోళ్ళ సోమేశ్వరరావు పాల్గొన్నారు. టిడిపి పామర్రు నియోజకవర్గ ఇన్చార్జి వర్ల కుమార్ రాజా యలమర్రు, ఈదుల మద్దాల, పెదపారుపూడి, గురువిందగుంట, దూళవానిగూడెం, తమ్మలంపాడులో నివాళులర్పించారు. టిడిపి మండల అధ్యక్షుడు చలసాని రమేష్ చౌదరి, కార్యదర్శి మసిముక్కు రాంబాబు, మాజీ ఎంపీపీ కాజా విజయలక్ష్మి, నత్తా వాణి, పార్వతి, సుభద్ర పాల్గొన్నారు. పెదపారుపూడిలో సర్పంచ్ చప్పిడి సమీరా కిషోర్, మండల విలేకరుల సంఘం అధ్యక్షుడు నత్తా భూషణ్ కుమార్, అరుంధతి బంధు సంక్షేమ సేవా మండలి రాష్ట్ర అధ్యక్షుడు పెదపూడి కాంతారావు నివాళులర్పించారు. **గుడ్లవల్లేరు :** గుడ్లవల్లేరు ప్రధాన సెంటర్లోని విగ్రహానికి మాజీ హైకోర్టు పిపి చిత్తరువు నాగేశ్వరరావు, బిఎస్పి నియోజకవర్గ నాయకులు వారా పాపారావు, అంబేద్కర్ అభిమానులు, వైఎస్ఆర్సిపి నాయకులు పూలమాలవేసి నివాళులర్పించారు. ఢిల్లీ హైకోర్టు న్యాయవాది మెండూ మురళీ నేతత్వంలో నడబడుచున్న మెండు రూరల్ డెవలప్మెంట్ సొసైటీ– వడ్లమాన్నాడులో ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. జిల్లా ప్రధాన కార్యదర్శి , శివార్జున నైపుణ్యాభివృద్ధి కేంద్రం ఫౌండర్, డైరెక్టర్ కాగిత శంకర సాంబశివరావు, మెండూ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ నైపుణ్యాభివృద్ధి కేంద్రం కో ఆర్డినేటర్ వీరమల్లు భవాని, కన్వీనర్లు ఫణి శ్రీ, హేమ లత, గ్రామస్తులు జంగం శివ కుమార్, చిలుకోటి రాము, జంగం ప్రసాద్, చిన్నం నాగరాజు, కటికల శేఖర్, కటికల సురేష్, కటికల కళ్యాణ్, కారే శ్రీనివాస్, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు. **చల్లపల్లి :** మండలంలోని చింతలమడ, పుచ్చగడ్డ, గంగుల వారి పాలెం, నాదెళ్ల వారి పాలెం , నిమ్మగడ్డ తదితర గ్రామాల్లో సిపిఎం కార్యదర్శి యద్దనపూడి మధు, మహమ్మద్ కరిముల్లా, బందారు కోటేశ్వరరావు , గుర్రం బిక్షం, దాసి కోటేశ్వరరావు, పల్లెసుబ్బారావు, ఘంటసాల ధర్మరాజు, లంకపల్లి సత్యనారాయణ, మేడేపల్లి వెంకటేశ్వరరావు, దోవా రమణయ్య బొంతు నాగార్జున, మాతంగి లక్ష్మయ్య, మాతంగి గంగయ్య, తలారి నాగేశ్వరరావు తదితరులు నివాళులర్పించారు. **మోపిదేవి:** మండల పరిధిలోని కొక్కిలిగడ్డ గ్రామ పంచాయతీలో సర్పంచ్ దిడ్ల జానకి రాంబాబు ఆధ్వర్యంలో నిర్వహించారు. గ్రామ సచివాలయం, ఎస్సీ కాలనీలోని విగ్రహం, బండికోళ్ల లంక గ్రామంలోని విగ్రహాల వద్ద పలువురు ప్రముఖులు పాలాభిషేకం నిర్వహించి, పూలమాలలతో నివాళులర్పించారు. మోపిదేవి మండల పరిషత్ కో ఆప్షన్ సభ్యులు చందన రంగారావు, ఎంపీటీసీ సభ్యులు దిడ్ల రాణి, గ్రామ ప్రముఖులు కంచర్ల వెంకట కృష్ణారావు నివాళులర్పించారు. కేశాని శివుడు, గ్రామ సచివాలయ ఉద్యోగులు, గుంటూరు సతీష్, కంచర్ల జయరావు, దోమతోటి సోమేశ్వరరావు పాల్గొన్నారు. **మచిలీపట్నం రూరల్ :** మచిలీపట్నం పరిధిలోని తాళ్లపాలెంలోని విగ్రహానికి జిల్లా ఎస్పి పి.జాషువా పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. **పమిడిముక్కల :** మండలంలోని అన్ని గ్రామాల్లో అంబేద్కర్ విగ్రహాలకు పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. పామర్రు ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్, పామర్రు నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి వర్ల కుమార్ రాజా, కృష్ణాపురంలో సర్పంచ్ వీరంకి బలుసులమ్మ, గంజాల సీతారామయ్య, గురజాలలో కొడమంచిలి మహేష్ మంటాడలో రమేష్, కొడాలి రాంబాబు నివాళులర్పించారు. **అవనిగడ్డ :** స్థానిక వైసిపి కార్యాలయం వద్ద, సీతాలంక వద్ద అంబేద్కర్, జగ్జీవన్‌రామ్ విగ్రహాలకు ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు పూలదండలు వేసి నివాళులర్పించారు. కడవకొల్లు నరసింహారావు, ఎంపీపీ తుంగల సుమతీదేవి, జెడ్పీటీసీ చింతలపూడి లక్ష్మీనారాయణ, సర్పంచ్ గోరుముచ్చు ఉమా, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు గుర్రం బసవయ్య, నియోజకవర్గ పార్టీ అధికార ప్రతినిధి సింహాద్రి వెంకటేశ్వరరావు, మాజీ సర్పంచ్ నలుకుర్తి పృథ్వీరాజ్, వైస్ ఎంపిపి పులిగడ్డ పిచ్చేశ్వరరావు, దిడ్ల కిరణ్, మండల కోఆప్షన్ సభ్యులు షేక్ నజీర్ భాష, పులిగడ్డ సర్పంచ్ దాసరి విజయ్ కుమార్, దక్షిణ శివాలయం సర్పంచ్ సనక సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు. టిడిపి ఆధ్వర్యంలో సీతా లంక వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి మాజీ ఉపసభాపతి మండలి బుద్ధ ప్రసాద్, జిల్లా ఉపాధ్యక్షులు మండలి వెంకట్రామ్, జిల్లా అధికార ప్రతినిధి కొల్లూరి వెంకటేశ్వరరావు, యాసం చిట్టిబాబు, కర్ర సుధాకర్, ఘంటసాల రాజమోహనరావు, మెగా వత్తు గోపి, తెలుగు మహిళ నియోజకవర్గ అధ్యక్షురాలు బండే నాగ వెంకట కనకదుర్గ, విశ్వనాథపల్లి పాప, బండి రాఘవ నివాళులర్పించారు. గాంధీ క్షేత్రం కార్యదర్శి మతి శ్రీనివాసరావు, బర్మా శ్రీనివాసరావు పాల్గొన్నారు. అవనిగడ్డలోని నిరాహార దీక్ష శిబిరం వద్ద అంబేద్కర్ చిత్రపటానికి జనసేన జిల్లా అధ్యక్షులు బండ్రెడ్డి రామకృష్ణ నివాళులర్పించారు. జిల్లా అధికార ప్రతినిధి రాయపూడి వేణుగోపాలరావు, జిల్లా ఉపాధ్యక్షులు మత్తి వెంకటేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షులు గుడివాడ శేషుబాబు పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మండల అధ్యక్షులు ది డ్ల వీర రాఘవులు, మైనార్టీ సెల్ నాయకులు మహమ్మద్ గౌస్ నివాళులర్పించారు. సబ్ కోర్ట్ సెంటర్లోని బార్ అసోసియేషన్ హాలులో బార్ అసోసియేషన్ అధ్యక్షులు కనక రఘురాం ప్రసాద్, న్యాయవాదులు అందే శివరామకృష్ణ, బడే వెంకట శేషగిరిరావు, పరుచూరి రాఘవేంద్రరావు, కొండవీటి ఈశ్వరరావు, కర్ర సుధాకర్, రాయపూడి వేణుగోపాలరావు, తిమ్మన సుబ్బారావు, నరహరిశెట్టి ఈశ్వరరావు, కోలా బాలాజీ, దామెర్ల నాగరాజు, తోట వీరబాబు, తుంగల శ్రీనివాసరావు పాల్గొన్నారు.


నివాళులర్పిస్తున్న ఉప్పాల హారిక, జెసి డాక్టర్ అపరాజితసింగ్


గుడివాడలో నివాళులర్పిస్తున్న గుడివాడ ఎమ్మెల్యే కొడాలి నాని


గన్నవరంలో ఎమ్మెల్యే వంశీ కార్యాలయంలో పాల్గొన్న నాయకులు


పెదపారుపూడిలో నివాళులర్పిస్తున్న పామర్రు ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్


ఉయ్యూరులో నివాళులర్పిస్తున్న పెనమలూరు ఎమ్మెల్యే కె.పి.సారధి


కృష్ణా విశ్వ విద్యాలయంలో మాట్లాడుతున్న విసి కె.రామ్మోహనరావు


మచిలీపట్నంలో నివాళులర్పిస్తున్న మాజీ మంత్రి కొల్లు రవీంద్ర


అవనిగడ్డలో నివాళులర్పిస్తున్న శాసనసభ్యులు సింహాద్రి రమేష్‌బాబు

ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్న బిజెపి

ప్రచార భేరి ప్రారంభోత్సవంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వై.వెంకటేశ్వరరావు, సిపిఐ రాష్ట్ర నేత ప్రసాద్



సభలో మాట్లాడుతున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వై.వెంకటేశ్వరరావు

ప్రజాశక్తి - కలెక్టరేట్ (కృష్ణా) : కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాల వల్ల దేశంలో పార్లమెంటు ప్రజాస్వామ్య వ్యవస్థ ఖూనీ అవుతోందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వై వెంకటేశ్వరరావు ఆందోళన వ్యక్తం చేశారు. "ప్రజావ్యతిరేక, నిరంకుశ, మతోన్మాద బిజెపిని సాగనంపుదాం - దేశాన్ని కాపాడుకుందాం" అన్న నినాదంతో సిపిఎం, సిపిఐ ఆధ్వర్యాన శుక్రవారం కృష్ణాజిల్లా మచిలీపట్నంలో ప్రచారభేరి ప్రారంభమైంది. తొలుత సిపిఎం కార్యాలయం నుండి ర్యాలీగా రైల్వేస్టేషన్ వరకూ బైక్ ర్యాలీ నిర్వహించారు. అక్కడ ఉన్న అంబేద్కర్ విగ్రహానికి నేతలు పూలమాల వేసి నివాళులర్పించారు. అక్కడ నుండి తిరిగి ర్యాలీగా పోర్ట్‌రోడ్, కోటవారి తుళ్ళ సెంటర్ మీదుగా పార్టీ కార్యాలయానికి చేరుకున్నారు. పార్టీ కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు ఘన నివాళులర్పించారు. అనంతరం మచిలీపట్నంలోని పార్టీ కార్యాలయంలో సిపిఎం కృష్ణాజిల్లా కార్యదర్శి వై.నరసింహారావు, సిపిఐ ఇన్చార్జి జిల్లా కార్యదర్శి తాతయ్య అధ్యక్షతన సభ జరిగింది. ఈ సభలో వై.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం బిజెపి, ఆర్‌ఎస్‌ఎస్, విధానాలకు అనుగుణంగా రాజ్యాంగాన్ని ధ్వంసం చేస్తోందన్నారు. ప్రశ్నించే వారిపై తప్పుడు కేసులు పెడుతూ వారిని జైల్లో పెట్టి భయభ్రాంతులకు గురిచేస్తోందని విమర్శించారు. నూతన విద్యా విధానాన్ని ప్రవేశపెట్టి దేశంలో కుల మత తత్వాలను పెంచి పోషించాలని కుట్ర పూరితంగా వ్యవహరిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. బిజెపి విధానాలు దేశానికి, రాజ్యాంగానికి ప్రమాదకరంగా మారాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలోనే బిజెపి అనుసరిస్తున్న రాజ్యాంగ, ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ అంబేద్కర్ 132వ జయంతి సందర్భంగా శుక్రవారం నుండి ఈనెల 30వ తేదీ వరకు ప్రచార భేరి నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా బిజెపి ప్రభుత్వం దేశానికి, ప్రజాస్వామ్యానికి, రాజ్యాంగానికి చేస్తున్న అన్యాయాన్ని ప్రజలకు వివరిస్తామన్నారు. దీనిలో భాగంగా లౌకిక, ప్రజాతంత్ర శక్తులను కూడగట్టి పోరాడతామని అన్నారు. సిపిఐ రాష్ట్ర నాయకులు ప్రసాద్ మాట్లాడుతూ నేటి బిజెపి ప్రభుత్వ హయాంలో ప్రజాస్వామ్య వ్యవస్థ రక్షణకు ఉధృత పోరాటాలు చేయాల్సిన అవసరం ఉందన్నారు. అంబేద్కర్ విగ్రహాలతో ప్రజలను మభ్యపెట్టడం కాదని, ఆయన ఆశాయల సాధన కోసం కషి చేయాలని అన్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వై.నరసింహారావు మాట్లాడుతూ జిల్లాలోని 25 మండలాల్లో సిపిఎం-సిపిఐ ప్రచార భేరి నిర్వహించనున్నట్లు తెలిపారు. దీనిలో భాగంగా ఈనెల 23న గన్నవరంలో భారీ బహిరంగ సభ నిర్వహిస్తామని, ఈ సభలో జాతీయ నాయకులు పాల్గొంటారని తెలిపారు. ముందుగా సిపిఎం పట్టణ కార్యదర్శి బూర సుబ్రహ్మణ్యం నేతలను వైదికపైకి ఆహ్వానించారు. సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి లింగం ఫిలిప్ వందన సమర్పణ చేశారు.

మహారాజశ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, గుడివాడ

E.P. No. 26/2022 in **O.S. No. 358/2020**

Between:

Thommandru Prabhakara Rao

...Decree Holder

AND

Simhadri Lakshmana Rao

...Judgement Debtor

వేలం ప్రకటన

కృష్ణా జిల్లా, గుడివాడ మండలం, వలివర్తిపాడు గ్రామపంచాయతి అందు గల నివేశన స్థలం Ac. 71 Square Yards మరియు అందులోని RCC Roofed Shed డోర్ నెం. 11/219, అసెస్మెంట్ నెం. 1068012249 లో R.S. No. 250 కలిగినటువంటి ఇంటి స్థలం, అందలి RCC Roofed Shed గుడివాడ సబ్ రిజిస్ట్రార్ వారి ఇలాకు JDR కు చెందిన ఆస్తికి హద్దులు. **తూర్పు:** మున్సిపల్ బజారు. **దక్షిణం:** గద్దె అర్జునరావు గారి స్థలం. **పడమర:** రోడ్డు. **ఉత్తరం:** రోడ్డు.

DHR విలువ: రూ. 25,00,000/-

Amin విలువ: రూ. 34,00,000/-

Encumberance Certificate ప్రకారం షెడ్యూల్ ఆస్తి మీద ఎటువంటి అన్యాక్రాంతములు, మార్టిగేజ్‌లు గాని లేవు. సదరు షెడ్యూల్ ఆస్తిని పై తెలిపిన కోర్టు నందు **ది. 01-05-2023వ తేదీన ఉదయం గం॥ 10.30 ని॥ల** లగాయితు పై కోర్టు వారి ఎదుట వేలం నిర్వహించబడును. కొనుగోలు చేయదలచినవారు ది. 1-5-2023వ తేదీన జరుగు వేలంలో కోర్టు వారి నిబంధనలకు లోబడి పాల్గొని పాడుకొనవచ్చును. కనుక యావన్మందికి ఈ విషయం తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టు వారి అనుమతితో)

B.DEVADANAM
Advocate, Nuzvid
Cell: 9347474135

నూజివీడు
తేది:12-4-23

అసమానతలు తొలగాలి : చంద్రబాబు

(మొదటి పేజీ తరువాయి)

అన్నారు. కృష్ణాజిల్లా గుడివాడలోని వికెఆర్, విఎన్‌బి ఇంజినీరింగ్ కళాశాల ఆడిటోరియంలో శుక్రవారం జరిగిన డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 132వ జయంతి కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. మాజీ ఎంఎల్‌ఎ, టిడిపి గుడివాడ ఇన్చార్జి రావి వెంకటేశ్వరరావు, టిడిపి నాయకుడు వెనిగండ్ల రాములు ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో అంబేద్కర్ చిత్రపటానికి చంద్రబాబు పూలమాల వేసి నివాళులర్పించారు.

గంజాయి కల్చర్ పెరిగిపోయింది

ఒకప్పుడు తులసి వనంలా కళకళలాడిన మన రాష్ట్రం నేడు జగన్ దుష్ట పాలనలో గంజాయి కల్చర్ పెరిగిపోయి యువత భవిష్యత్తు ప్రమాదంలో పడిపోయిందని చంద్రబాబు అన్నారు. గుడివాడ నుండి ఆరుగొలను మీదుగా హనుమాన్‌జంక్షన్ వెళ్లారు. ఆంజనేయ స్వామి ఆలయంలో ఆయన ప్రత్యేక పూజలు చేశారు. జిల్లా నలుమూలల నుంచి వచ్చిన పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున ఆయనకు స్వాగతం పలికారు. పసుపు జెండాలతో కదం తొక్కారు. జై చంద్రబాబు అంటూ నినాదాలు చేశారు. "ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి.. జగన్ పోవాలి...చంద్రబాబు రావాలి" అంటూ చేసిన నినాదాలతో జంక్షన్ మారుమోగింది. ఆంజనేయ స్వామి ఆలయంలో చంద్రబాబు ప్రత్యేక పూజలు చేయించారు. అనంతరం ఆయన ర్యాలీగా ఏలూరు జిల్లా నూజివీడు వెళ్లారు. ఈకార్యక్రమంలో టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య, విజయవాడ ఎంపీ కేశినేని నాని, మాజీ ఎంపి కొనకళ్ల నారాయణ, మాజీమంత్రులు కొల్లు రవీంద్ర, దేవినేని ఉమామహేశ్వరరావు, పిన్నమనేని వెంకటేశ్వరావు, మాజీ ఎంఎల్‌ఎలు నల్లగట్ల స్వామిదాసు, బూరగడ్డ వేదవ్యాస్, బోడే ప్రసాద్, మాజీ ఎంఎల్‌సి వైవిబి రాజేంద్రప్రసాద్, నాయకులు మాగంటి బాబు, పట్టాభి రామారావు, గన్నవరం నియోజకవర్గ నేతలు పాల్గొన్నారు.

జంక్షన్లో ఫ్లెక్సీల కలకలం

గన్నవరం నియోజకవర్గంలో కీలక సమస్యలను ఎత్తిచూపుతూ, చంద్రబాబును విమర్శిస్తూ జంక్షన్లో వెలసిన ఫ్లెక్సీలు కలకలం రేపాయి. "డెల్టా షుగర్ ఫ్యాక్టరీని మూసివేయడం, మల్లవల్లి ఎపిఐఐసి, గన్నవరం విమానాశ్రయ విస్తరణకు భూములు తీసుకుని అర్హులైన వారికి పరిహారం ఇవ్వకుండా, విజయవాడ ఇన్నర్ రింగురోడ్డు నిర్మాణంలో ఓ రౌడీ షీటరు హోటల్ కూల్చకుండా రామవరప్పాడు కాల్వగట్లపై పేదల ఇళ్లుకూల్చడం, హుదూద్ బాధితుల సాయం కోసం రూ.50 లక్షలు విరాళంగా సేకరించి లోకేష్‌కు ఇస్తే మాయం చేసారు, పోలవరం కాల్వ, బ్రహ్మయ్య లింగం చెరువు అభివద్ధి అంటూ సామంత మంత్రితో మట్టి దోపిడీ చేసినందుకు, లక్ష ఇళ్ల పట్టాలంటూ పేదలకు స్థలాలు ఇవ్వకుండా మోసం చేసినందుకు స్వాగతం పలకాలా" అని రాసి ఉన్న ఫ్లెక్సీలను చంద్రబాబు వెళ్లే దారిలో పలుచోట్ల కట్టారు. "ఇదేమీ ఖర్మ చంద్రబాబు, బైబై బాబూ" అంటూ ఫ్లెక్సీలపై రాశారు. ఇది వైసిపి వారి పనేనని టిడిపి శ్రేణులు విమర్శించడం కనిపించింది.



జంక్షన్లో జరిగిన సభకు హాజరైన జనం

కళ్యాణి కుటుంబానికి పరామర్శ

గన్నవరం ఘటనల కేసులో ఉండి హనుమాన్ జంక్షన్లో ఇటీవల అరెస్టయిన టిడిపి మహిళా నాయకురాలు మూల్పూరి కల్యాణి ఇంటికి చంద్రబాబు వెళ్లారు. ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించి, ఓదార్చి ధైర్యం చెప్పారు.

ఆరుగొలనులో స్వల్ప ఉద్రిక్తత

ఆరుగొలనులో చంద్రబాబుకు స్వాగతం పలికేందుకు పెద్దఎత్తున తరలివచ్చిన టిడిపి శ్రేణుల్లోకి వైసిపి జెండాతో కొంతమంది పరిగెత్తుకురావడంతో అలజడి రేగింది. టిడిపి కార్యకర్తలు తీవ్ర ఆగ్రహానికి వ్యక్తంచేశారు. అయినా లెక్క చేయకుండా వైసిపికి చెందిన కొంతమంది వ్యక్తులు జెండాలతో హడావుడి చేయడంతో టిడిపి కార్యకర్తలు అడ్డుకున్నారు. వైరివర్గాల మధ్య తోపులాట జరిగింది. టిడిపికి చెందిన ఓ వ్యక్తిని వైసిపికి చెందిన వ్యక్తి కర్రతో కొట్టడంతో తలకు గాయమైంది. పోలీసులు రంగంలోకి దిగి వైసిపి కార్యకర్తలను బయటకు లాక్కెళ్లారు. "మా కార్యకర్తను కొడతారా" అంటూ టిడిపి నాయకులు, కార్యకర్తలు ఊగిపోయారు. పోలీసులు అందరినీ సర్దుబాటు చేశారు. ఆ తర్వాత చంద్రబాబు రావడంతో జరిగిన దాడిని ఆయన దష్టికి తీసుకువెళ్లారు. చంద్రబాబు వెంటనే ఎస్‌పికి ఫోన్ చేసి ఫిర్యాదు చేశారు.

సిద్ధార్థ వైద్య కళాశాలలో అంబేద్కర్ జయంతి

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : సిద్ధార్థ వైద్య కళాశాలలో మైక్రోబయాలజీ ప్రొఫెసర్ డాక్టర్ ప్రశాంతి ఆధ్వర్యాన శుక్రవారం డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతి నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ ఎం.వి.రంగారావు, ఎల్‌టి వీరన్న, ఎపిజిఇఎ విజయవాడ నగర శాఖ కార్యదర్శి, కెబిఎస్.శేఖరబాబు, కళాశాల వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

KONDAPALLI MUNICIPALITY : KONDAPALLI

Tender Notice No .1461 /2023-E1 **Dt. 15-04-2023**

E-PROCUREMENT TENDER NOTICE

1 No. of Works	:	2No
2 Total value of Works	:	Rs. 10,54,068.00
3 Bid Document Download Starting Date	:	15-04-2023, 11.00 AM
4 Bid Document Download End Date	:	29-04-2023, 02.30 PM
5 Last Date & Time for receipt of bids	:	29-04-2023, 03.00 PM
6 Bid Opening Date	:	29-04-2023, 03.30 PM

Further details can be seen @ e-Procurement market place at
www.tender.apeprocurement.gov.in

Sd/- Commissioner, KONDAPALLI MUNICIPALITY: KONDAPALLI

IN THE COURT OF THE II JUNIOR CIVIL JUDGE: CITY CIVIL COURT AT: HYDERABAD
O.S. No. 3014 of 2021

Between:-
Union Bank of India [A Govt. of India undertaking] [Formerly] Andhra Bank, Credit Card Division, Koti, Hyderabad, rep.by its Sr.Manager(Law) &Authorized Officer,
...Plaintiff

A n d

Sri.Shaik Manoz Baji,
...Defendant

To
Sri.Shaik Manoz Baji, S/o.Kaleshavali Shaik, Aged about 42 Years, Occ: Employee, R/o.D.No.8-169-3/2, Flat No.302, Nirmalagiri Residency, Padmajanagar, Tadigadapa, Vijayawada, A.P-521137.

Take Notice that the above mentioned Suit is filed against you for recovery of a sum of Rs.2,41,044-89ps towards utilization of Credit card. The above mentioned Suit is posted for your appearance on 28-04-2023.

In case of your failure to attend before the Court on 28-04-2023 at 10-30 A.M. either in person or through a Counsel the matter will be decided in your absence by setting you exparte.

(BY ORDER OF THE COURT)
T.Bhagya Raju
& Associate Advocates,
Counsel for the Plaintiff,
Flat No.402, Nirmal Ratna Aprts,
Opp: R.S.Brothers, Chandanagar,
Gangaram Village, HYDERABAD-50.

IN THE COURT OF THE XXI JUNIOR CIVIL JUDGE: CITY CIVIL COURT AT: HYDERABAD
O.S. No. 2951 of 2020

Between:-
Union Bank of India [A Govt. of India undertaking] [Formerly] Andhra Bank, Credit Card Division, Koti, Hyderabad, rep.by its Sr.Manager(Law) &Authorized Officer,
...Plaintiff

A n d

Sri.G.A.C.Srinivas,
...Defendant

To
Sri.G.A.C.Srinivas, S/o.Suryachandrarao, Aged about 50 years, Occ:Govt.Employee, R/o.H.No.32-19-13/A, Gummadithota, Banduladoddi, Mogalrajpuram, Vijayawada, A.P-520002.

Take Notice that the above mentioned Suit is filed against you for recovery of a sum of Rs.2,32,656-29ps towards utilization of Credit card. The above mentioned Suit is posted for your appearance on 28-06-2023.

In case of your failure to attend before the Court on 28-06-2023 at 10-30 A.M. either in person or through a Counsel the matter will be decided in your absence by setting you exparte.

(BY ORDER OF THE COURT)
T.Bhagya Raju
& Associate Advocates,
Counsel for the Plaintiff,
Flat No.402, Nirmal Ratna Aprts,
Opp: R.S.Brothers, Chandanagar,
Gangaram Village, HYDERABAD-50.

కెవిపిఎస్ ఆధ్వర్యాన అంబేద్కర్ జయంతి

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : కెవిపిఎస్ ఆధ్వర్యాన 7వ డివిజన్ మొగల్రాజపురం బందుల దొడ్డి సెంటర్‌లో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 132వ జయంతి నిర్వహించారు. అనంతరం కెవిపిఎస్ నగర ప్రథమ అధ్యక్షులు, ట్రేడ్ యూనియన్ నాయకులు గుండిమెడ ఏసుదాసు 16వ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమాల్లో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కోట కళ్యాణ్, పోస్టల్ యూనియన్ నాయకులు గంజి రామారావు, కెవిపిఎస్ తూర్పు సిటీ కార్యదర్శి గుండిమెడ క్రాంతి కుమార్, అధ్యక్షుడు శ్యాంబాబు, సిపిఎం తూర్పు సిటీ కమిటీ సభ్యులు డి.శ్రీనివాస్, మురహరి, కెవిపిఎస్ నాయకులు డానియేలు, నాగ రాజు, జాక్సన్, చిన్నారి, హిట్లర్, శివ తదితరులు పాల్గొన్నారు.



సామాజిక న్యాయానికి ఆద్యుడు అంబేద్కర్ : మంత్రి జోగి

ప్రజాశక్తి - పెడన, గూడూరు : భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్.అంబేద్కర్ అణగారిన వర్గాల బాగుకోసం తన జీవితాన్ని ధారపోసిన గొప్ప ఆదర్శమూర్తని రాష్ట్ర గహ నిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్ అన్నారు. శుక్రవారం డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 132వ జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని గూడూరు, పెడన మండలం తోటమూల, పెడన మున్సిపల్ కార్యాలయం, వైసిపి కార్యాలయాల వద్ద ఆయన అంబేద్కర్ విగ్రహాలకు, చిత్రపటాలకు తనయుడు జోగి రాజీవ్, స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం బడుగు బలహీన వర్గాల సామాజిక ఆర్థిక స్థితిగతులను మార్చిందని, అంతటి గొప్ప మహనీయుడు దేశంలో పుట్టటం భారతీయుల అదష్టమని అన్నారు.



ఐక్యతతోనే బిసిలకు రాజ్యాధికారం

రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య : ఘనంగా బహుజన సాహిత్య అకాడమీ అవార్డుల ప్రదానం

ప్రజాశక్తి-ఉయ్యూరు

వెనుకబడిన తరగతులు (బిసి)లు ఐక్యంగా ఉండటం ద్వారా జాతీయ, రాష్ట్రాల్లోనూ ప్రత్యామ్నాయ రాజకీయశక్తిగా ఎదుగవచ్చునని రాజ్యసభ సభ్యులు, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్.కృష్ణయ్య అభిప్రాయపడ్డారు. భారత రత్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 132వ జయంతి సందర్భంగా, ప్రపంచ జ్ఞాన దినోత్సవాన్ని పురస్కరించుకుని బహుజన సాహిత్య అకాడమీ (బిఎస్ఎ) జాతీయ అధ్యక్షులు నల్లా రాధాకృష్ణమూర్తి నేతృత్వంలో, బిఎస్ఎ రాష్ట్ర అధ్యక్షులు జంపాన శ్రీనివాసగౌడ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఉయ్యూరు పట్టణంలో బహుజన సాహిత్య అకాడమీ 3వ ఆంధ్రప్రదేశ్ స్టేట్ కాన్ఫరెన్స్, అవార్డుల (2023) ప్రధాన కార్యక్రమం శుక్రవారం సాయంత్రం 5 గంటలకు స్థానిక బైపాస్ రోడ్ లోని అయ్యప్ప స్వామి గుడి సమీపంలోని గ్రీన్ ల్యాండ్ రిసార్ట్స్ ఆవరణలో సర్దార్ గౌతు లచ్చన్న సభా ప్రాంగణంలో ఘనంగా జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ రాజకీయ, ఆర్థిక, సామాజిక రంగాల్లో బిసిలు మరింతగా ఎదగాలని ఆకాంక్షించారు. తద్వారానే బిసిలకు మరింత ఉన్నత స్థానాల్లోకి వెళ్లటానికి అవకాశం ఉంటుందన్నారు. బిసిలకు రిజర్వేషన్లు మరింతగా పెంచాల్సిన అవసరం ఉందన్నారు. ఉద్యోగ, ఉపాధి రంగాల్లో మరింతగా రాణించటానికి ప్రభుత్వాలు పథకాలు ప్రవేశపెట్టాలని కోరారు. సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి బిసిల సంక్షేమానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నారని వివరించారు. కృష్ణాపరిషత్ ఛైర్‌పర్సన్ ఉప్పాల హారిక, పామర్రు శాసనసభ్యులు కైలే అనిల్‌కుమార్ మాట్లాడుతూ సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి బిసిల పక్షపాతిగా పనిచేస్తున్నారన్నారు. బహుజన సాహిత్య అకాడమీ అధ్యక్షులు నల్లా రాధాకృష్ణ మాట్లాడుతూ సమాజంలో వివిధ రంగాల్లో పనిచేస్తున్న వారిని గుర్తించి వారికి అవార్డులు ఇస్తున్నామన్నారు. తద్వారా వారు మరింతగా ఆయా రంగాల్లో రాణించటానికి అవకాశం ఉంటుందన్నారు. మాజీ మంత్రి వడ్డే శోభనాద్రీశ్వరరావు మాట్లాడుతూ అంబేద్కర్ స్ఫూర్తితో యువత మరింతగా హక్కుల కోసం పోరాడాలని కోరారు. బీసీ సంక్షేమ సేన రాష్ట్ర అధ్యక్షులు శొంఠి రాజు, బహుజన సాహిత్య అకాడమీ రాష్ట్ర అధ్యక్షులు జంపాన శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ బిసిలు ఐక్యంగా ఉంటే మరింతగా హక్కులు సాధించుకోగలమన్నారు. ఉత్తమ సంఘ సేవకులు గురజాడ వెంకటేశ్వరరావు, ఉత్తమ ప్రజా సేవకులు రాజులపాటి రామచంద్రరావు, ఉత్తమ పాత్రికేయులుగా దాసరి ఆళ్వారుస్వామి, కె.సాల్మన్‌రాజు, వడ్డేశ్వరం నాగేశ్వరరావు, ఉత్తమ యోగాచార్యగా దావులూరి రాధాకృష్ణమూర్తి, ఆయుర్వేద వైద్యరత్నగా డాక్టర్ దీవి చిన్మయలకు అవార్డులను అతిథులు అందజేశారు. జంపాన రఘుబాబు, ప్రకాష్, డాక్టర్ పూర్ణిమ, కె.శివనాగేంద్రం, ఉయ్యూరుకు చెందిన పలువురు ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఆర్.కృష్ణయ్య



దీవిచిన్మయకు అవార్డును అందజేస్తున్న కృష్ణయ్య, రాధాకృష్ణమూర్తి


ఉయ్యూరులో మాట్లాడుతున్న మాజీ మంత్రి వడ్డే శోభనాద్రీశ్వరరావు


పమిడిముక్కల మండలంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్


బంటుమిల్లిలో


చల్లపల్లిలో


ఘంటసాలలో


కోడూరులో


గుడ్లవల్లేరులో

యువతకు ఆదర్శప్రాయుడు : ఎస్‌పి

ప్రజాశక్తి - మచిలీపట్నం అర్బన్

భారత రాజ్యాంగ నిర్మాత, బాబా సాహెబ్ డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు శుక్రవారం స్థానిక జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. పోలీసు అధికారులు, సిబ్బంది, కార్యాలయ సిబ్బంది సమక్షంలో అంబేద్కర్ చిత్రపటానికి జిల్లా ఎస్పీ పి జాషువా పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ



సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ బాబాసాహెబ్ అంబేద్కర్ ప్రపంచ దేశాలను భారతదేశం వైపు తలెత్తి చూసేలా భారత రాజ్యాంగాన్ని నిర్మించారన్నారు. ఎన్నో వివక్షతల నడుమ తన చదువును పూర్తి చేసుకుని, డిగ్రీలను చేతబూని నేటి యువతకు ఆదర్శంగా నిలిచారని తెలిపారు.

అంబేద్కర్ విగ్రహానికి వీఆర్‌ఏల వినతి

ప్రజాశక్తి-పెడన

అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని పెడన వీఆర్‌ఏల సంఘ సభ్యులు తమ న్యాయపరమైన కోరికలను రాష్ట్ర ప్రభుత్వం పెడచెవిన పెడుతోందనీ, తమ సమస్యలను పరిష్కరించాలని పెడన తోట మూలలో సెంటర్‌లోని విగ్రహానికి గ్రామ రెవెన్యూ సహాయకులు వీఆర్‌ఏలు వినతిపత్రాన్ని ఉంచారు. తమకు గత ప్రభుత్వం డిఏ రూపంలో రూ.300 ఇచ్చేవారనీ, జీతంగా రూ.10,500 వచ్చేదని పేర్కొన్నారు. తమ జీతాల నుండి డిఏ రికవరీ రూ.300 చేస్తుండటంతో హైకోర్టును ఆశ్రయించామని పేర్కొన్నారు. అందువల్ల తిరిగి రికవరీ మొత్తాన్ని తమకు ఇవ్వాలని కోరారు. కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని కోరారు. నామినీలుగా పనిచేస్తున్న వీఆర్‌ఏలకు ఉద్యోగ భద్రత కల్పించాలనీ, వీఆర్‌ఏ నుండి నైట్ వాచ్మెన్‌గా, ఇతర పోస్టులు పోస్టులు ప్రకారం భర్తీ చేయాలని కోరారు. సీనియార్టీప్రకారం వీఆర్వోలుగా ప్రమోషన్ ఇవ్వాలని విజ్ఞప్తిచేశారు. వీఆర్‌ఏ పెడన మండల అధ్యక్షులు నారగాని వీర రాఘవులు, మండల కార్యదర్శి జి.నాగమల్లేశ్వరరావు, కె.సర్వేశ్వరరావు, వీఆర్‌ఏలు తదితరులు పాల్గొన్నారు.

సుస్థిరాభివృద్ధి లక్ష్యాల సాధనకు కృషి చేయాలి : ఇన్చార్జి కలెక్టర్

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా)

జిల్లాలో ఫ్యామిలీ డాక్టర్ విధానం పటిష్టవంతంగా అమలు చేయాలని, నిర్దేశించిన లక్ష్యాలు సాధించాలని జాయింట్ కలెక్టర్, ఇన్ చార్జి కలెక్టర్ డాక్టర్ అపరాజిత సింగ్ అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కెఎస్ జవహర్ రెడ్డి శుక్రవారం జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. సుస్థిరాభివృద్ధి లక్ష్యాలు, నాడు-నేడు, ఫ్యామిలీ డాక్టర్ విధానం తదితర అంశాలపై సమీక్షించారు. జిల్లా జాయింట్ కలెక్టర్, ఇన్చార్జ్ కలెక్టర్ కలెక్ట రేట్ నుండి వీడియో కాన్ఫరెన్సులో పాల్గొని జిల్లా ప్రగతిని వివరించారు. సుస్థిరాభివృద్ధి లక్ష్యాలకు సంబంధించి 8 అభివృద్ధి సూచికల్లో జిల్లా సాధించిన ప్రగతి జెసి వివరిస్తూ జిల్లాలో ఆధార్ సవీకరణ అంశంలో 85.66 శాతం లక్ష్య సాధన జరిగిందన్నారు. అనీమియా నివారణ చర్యల్లో భాగంగా 10-19 మధ్య వయస్సు గల పాఠశాల విద్యార్థినులు 36,237 మందిని అనీమియా పరీక్షలు నిర్వహించినట్లు, 10-19 మధ్య వయస్సు గల సంక్షేమ హాస్టళ్ల విద్యారీనులు మొత్తం 3,204 మందికి గాను 2207 మందికి అనీమియా పరీక్షలు నిర్వహించామన్నారు. వీరిలో 1985 మంది బరువు తక్కువుగా ఉన్నట్లు గుర్తించి వారికి అవసరమైన పోష కాహారం అందిస్తున్నట్లు తెలిపారు. పాఠశాలల్లో బాలికల టాయిలెట్స్ ఏర్పాటుకు సంబంధించి జిల్లాలో గల మొత్తం 1344 పాఠశాలల్లో 1308 పాఠశాలల్లో బాలికల టాయిలెట్స్ ఉండగా 1290 పాఠశాలల్లో ఫంక్షనింగ్ లో ఉన్నట్లు మిగతావి ఫంక్షనింగ్ లోకి తేవడం, బాలికల టాయిలెట్స్ లేని పాఠశాలలో నిర్మించాల్సివుందన్నారు. జిల్లాలో ఫ్యామిలీ డాక్టర్ విధానం పటిష్టవంతంగా అమలుకు చర్యలు తీసుకుంటున్నామని, వైద్యులు, సిబ్బంది. గ్రామాలు సందర్శించి వైద్య పరీక్షలు నిర్వహించడం ద్వారా డయాబెటిక్, అధిక రక్తపోటు గల వారిని, ఇవి రెండూ కలిగిన వారిని గుర్తించి వారికి అవసరమైన మందులు అందించి వ్యాధుల నివారణకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. కంటి వెలుగు మూడవ విడత క్రింద అవ్వా, తాతలకు కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి కంటిఅద్దాలు పంపిణీ చేయడంతో పాటు అవసరమైన వారికి శస్త్ర చికిత్సకు కూడ నిర్వహించడం ద్వారా ప్రభుత్వ లక్ష్యాలు సాధనకు కృషిచేస్తున్నామన్నారు. జిల్లాలో నాడు-నేడు పథకం క్రింద పాఠశాలల్లో అదనపు తరగతి గదులు, కిచెన్ షెడ్, ప్రహరీగోడల నిర్మాణం, రన్నింగ్ వాటర్తో టాయిలెట్స్ ఏర్పాటు, త్రాగునీరు సరఫరా, ఫర్నిచర్ ఏర్పాటు తదితర 11 రకాలైన మౌలిక వసతుల అభివృద్ధికి సంబంధించి 166 అదనపు తరగతి గదుల నిర్మాణ పనుల పురోగతికి సంబంధించి 110 పనులు ప్రారంభమై వివిధ నిర్మాణా దశల్లో ఉన్నాయని తెలిపారు. కిచెన్ షెడ్ల నిర్మాణానికి సంబంధించి జిల్లాలో 238 పనులు మంజూరు కాగా, 140 పురోగతిలో ఉన్నాయని తెలిపారు. జిల్లాలో అన్ని పాఠశాలల్లో మే ఆఖరు నాటికి రాత్రి కాపలాదారును ఏర్పాటు చేయటానికి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. సిపివో వై. శ్రీలత, డిఎల్ డివో సుబ్బారావు, ఐసిడిఎస్ పిడి ఎస్. సువర్ణ, డిఎంఅండ్ హెచ్ఓ డా. గీతాబాయి, సమగ్ర శిక్షా సహాయ ప్రాజెక్టు కోఆర్డినేటర్ శేఖర్, డిప్యూటి కలెక్టర్ ట్రైనీ చైతన్య వీసిలో పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఇన్‌ఛార్జి కలెక్టర్ డాక్టర్ అపరాజితసింగ్

చిచ్చా ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు

ప్రజాశక్తి-వన్‌టౌన్: స్థానిక చిట్టినగర్ 48వ డివిజన్ మోతీ మసీద్ ప్రాంగణంలో వున్న షాధి ఖానాలో శుక్రవారం వైసిపి నాయకులు అబ్దుల్ గని చిచా, హబీబుల్లా అధ్వర్యంలో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాసరావు పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ రుహుల్లా, వెలంపల్లి అల్లుడు చక్రవర్తి, ఎంబిఎస్ బాషా, వక్ఫ్ బోర్డ్ ఖాజా, రాయన నరేంద్ర, జిల్లా వక్ఫ్ బోర్డ్ చైర్మన్ గౌస్ మొహిద్దిన్, ఆత్తులూరి పెద్దబాబు, ఖాజా, అయితా కిషోర్, పిళ్లా జగ్గు, 54వ డివిజన్ కార్పొరేటర్ అబ్దుల్ ఆర్షద్ పాల్గొన్నారు.



నేడు జాబ్‌మేళా

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్: జిల్లా ఉపాధి కార్యాలయం నందు ఈనెల 15వ తేదీన జాబ్‌మేళా నిర్వహించనుననట్లు జిల్లా ఉపాధి అధికారి డాక్టర్ పి.వి. రమేష్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. మెడ్‌ప్లస్ ఫార్మశీ ఆధ్వర్యంలో వివిధ ఉద్యోగాలకు సంబంధించి 80 ఖాళీలను ఈజాబ్‌మేళా నందు భర్తీ చేయనున్నట్లు తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు ఈ నెల 15వ తేదీ ఉదయం ప్రభుత్వ ఐటిఐ కళాశాల ఆవరణలోని ఉపాధి కార్యాలయంలో హాజరుకావచ్చని తెలిపారు.

ఫ్లూ ఇన్ఫెక్షన్ల నివారణకు వ్యాక్సినేషన్

ప్రజాశక్తి-విజయవాడఅర్బన్: ఫ్లూ ఇన్ఫెక్షన్లు ఇటీవల కాలంలో ఎక్కువగా వస్తున్నాయని, వీటి నివారణకు వ్యాక్సినేషన్‌తో కొంత వరకు ఉపశమనం కలుగుతుందని బ్రైట్స్ చిల్డ్రన్స్ హాస్పటల్స్ వైద్యులు డాక్టర్ బి.కార్తీక్‌రెడ్డి అన్నారు. నగరంలోని హాస్పటల్‌లో శుక్రవారం జరిగిన అవగాహనా సదస్సులో ఆయన మాట్లాడుతూ ఫ్లూ ఇన్ఫెక్షన్ కారణంగా ఐదేళ్లలోపు చిన్నారులు తీవ్రమైన అనారోగ్యం బారిన పడుతున్నారన్నారు. ఈ ఏడాది హెచ్3ఎన్2 ఉపకరపు వైరస్ కారణంగా ఎక్కువగా ఫ్లూ ఇన్ఫెక్షన్లు కనిపిస్తున్నాయని తెలిపారు. వ్యాక్సినేషన్ వల్ల వైరస్ నుండి రక్షణ పొందడంతో పాటు ఇతర ఫ్లూ వైరస్‌లు రాకుండా కాపాడుకోవచ్చని తెలిపారు.

100 బిలియన్ల టర్నోవర్ లక్ష్యంగా హాయర్

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్: గృహోపకరణాల మార్కెట్‌లో గ్లోబల్ లీడర్‌గా ఉన్న హాయర్ వినూత్న ఉత్పత్తులతో 100 బిలియన్ల టర్నోవర్ లక్ష్యంగా ముందుకు వెళుతుందని సంస్థ అధ్యక్షులు సతీష్ తెలిపారు. నగరంలోని ఓ హోటల్‌లో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ 2024 నాటికి అన్ని గృహోపకరణాలు, వినియోగదారుల ఎలక్ట్రానిక్స్‌లో వన్‌స్టాప్ సొల్యూషన్‌గా ఉండాలనేది లక్ష్యంగా నిర్ణయించినట్లు తెలిపారు. రానున్నకాలంలో కూడా మరిన్ని నూతన ఉత్పత్తులను తీసుకురానున్నట్లు తెలిపారు.

రాజ్యాంగానికి బిజెపి తూట్లు

తిరువూరులో ప్రచారభేరి ప్రారంభం

ప్రజాశక్తి-తిరువూరు

బిజెపి ప్రభుత్వం అంబేద్కర్ రాసిన రాజ్యాంగానికి ఒకవైపు తూట్లు పొడుస్తూ మరో పక్క సామాన్యుడిపై భారాలు మోపుతుందని సిపిఎం ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మేకల నాగేంద్రప్రసాద్ విమర్శించారు. కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక, నిరంకుశ విధానాలకు వ్యతిరేకంగా చేపట్టిన ప్రచారభేరి కార్యక్రమాన్ని శుక్రవారం తిరువూరు బోసుబొమ్మ సెంటర్‌లో ప్రారంభించారు. ముందుగా నాయకులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాగేంద్రప్రసాద్ మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం దేశంలో మత ఘర్షణలను ప్రేరేపిస్తూ రాజకీయ లబ్ధి కోసం తహతహలాడుతుందన్నారు. దేశంలో నిరుద్యోగం పెరిగిపోయిందని, ఉపాధి లేక పేదలు ఆకలితో ఆలమట్టిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు గుళ్లపల్లి వెంకటరత్నం, నూకల సత్యనారాయణ, ఎం.ప్రభాకరరావు, ఎస్వీ.భద్రం, ఎస్.వెంకటేశ్వర్లు, బి.వెంకటేశ్వరరావు, ఆకుల రవి, పి.శ్రీనివాసరావు, కె.వి.రత్నం, ఎస్.కె.మస్తాన్, నాగుల్‌మీరా, చప్పిడి సురేష్, ఎం.చింతయ్య, ఎం.ఇజ్రాయెల్, తోట కృష్ణ, సంజీవరావు, జె.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



తిరువూరులో ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు

ప్రజాశక్తి-విజయవాడరూరల్: బిజెపి విధానాలకు వ్యతిరేకంగా చేపట్టిన ప్రచారభేరి గోడపత్రిను పి.నైనవరం గ్రామంలో శుక్రవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో చెప్పిడి రాంబాబు, మాతంగి నాగమల్లేశ్వరరావు, సిపిఎం రూరల్ మండల కార్యదర్శి మాతంగి ఆంజనేయులు. నాగోతి ప్రసాదు, ముదిగొండ కోటేశ్వరరావు, అద్దేపల్లి రామారావు, సట్టు శ్రీనివాసరావు, సురేష సురగాని బుజ్జి, దుర్గారావు పాల్గొన్నారు.

ముగిసిన క్రికెట్ పోటీలు

ప్రజాశక్తి-చందర్లపాడు: మండలంలోని పాత బెల్లంకొండవారిపాలెం గ్రామంలో అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని నిర్వహించిన మెగా క్రికెట్ టోర్నమెంట్ శుక్రవారం ముగిసింది. ఈ టోర్నమెంట్లో 50 టీంలు పాల్గొన్నాయి. విజయం సాధించిన అడివిరావులపాడు క్రికెట్ టీంకు చందర్లపాడు మాజీ జడ్పిటిసి సభ్యులు వాసిరెడ్డి ప్రసాద్ చేతుల మీదుగా రూ.25 వేలు అందజేశారు. ఈ కార్యక్రమంలో వడ్లమూడి లక్ష్మీనారాయణ, కె.సుబ్బారావు, గద్దె హనుమంతరావు పాల్గొన్నారు.



కబడ్డీ పోటీలు ప్రారంభం

ప్రజాశక్తి-నందిగామ: అంబేద్కర్ జయంతి ఉత్సవాల సందర్భంగా దళిత చైతన్య వేదిక, స్నేహ క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో ఎన్‌జిఒ హోమ్ ఆవరణలో రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలను ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణ్‌కుమార్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కన్నెకంటి సజ్జన్ రావు, పెసరమల్లి శేఖర్‌రావు, ఆర్డీవో రవీంద్ర, కమిషనర్ డాక్టర్ జయరాం తదితరులు పాల్గొన్నారు.



మైలవరం సిఐగా మోహన్‌రెడ్డి



ప్రజాశక్తి-మైలవరం: మైలవరం సర్కిల్ ఇన్స్పెక్టర్‌గా మోహన్‌రెడ్డి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చట్టవిరుద్ధమైన కార్యక్రమాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

విద్యుత్ షాక్‌తో వ్యక్తి మృతి

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: బూదవాడ గ్రామ సమీపంలోని అల్ట్రాటెక్ సిమెంట్ ఫ్యాక్టరీకి సంబంధించిన కేబుల్ వైర్ షాక్ తగిలి వ్యక్తి మృతిచెందిన సంఘటన శుక్రవారం చోటుచేసుకుంది. గూగులోతు నాగేశ్వరరావు(37) పొలంలో పనిచేస్తుండగా కరెంట్ షాక్ తగిలి మరణించాడు. ఆయనకు భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.